

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 22 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 18


రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత రేవంత్ సర్కార్దే..!

బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలి

మాజీ మంత్రులు దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్ , మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం, ఎమ్మెల్సీ పోచంపల్లి




# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

ఎల్కతుర్తి (భీమదేవరపల్లి), ఏప్రిల్ 21(మేజర్ న్యూస్ సూర్య): అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ , ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. సోమవారం ఎల్కతుర్తి మండలం చింతలపల్లి లో ఈనెల 27న నిర్వహిస్తున్న బి ఆర్ ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల ఏర్పాట్లను మాజీ మంత్రులు దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సతీష్ కుమార్, వినయ్ భాస్కర్ లు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..అధికారాన్ని చేజిక్కించేందుకు అమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటిని మిగతా 2లో..

## 26 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఆర్ఐ వినీత్ కుమార్



2 లో

# రైతుల భూ హద్దులను చెరిపేయడం దుర్మార్గమైన చర్య



సభ పేరుతో కాలువలను నాశనం చేస్తున్న బిఆర్ఎస్

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

ఎల్కతుర్తి (భీమదేవరపల్లి), ఏప్రిల్ 21(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈనెల 27 న నిర్వహించబోయే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్ల పేరుతో రైతుల భూమి హద్దులను చెరిపేయడం దుర్మార్గమైన చర్య అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పేర్కొన్నారు. సోమవారం

## కొండపర్తి గ్రామాన్ని సందర్శించిన గవర్నర్ సెక్రెటరీల బృందం



2 లో

## భానుడి ప్రతాపానికి మహిళా రైతు మృతి

ఘటన స్థలానికి చేరుకొని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



2 లో

## కదంతొక్కిన ముస్లిములు

నూతన వక్ఫ్ చట్టం రద్దుకై భారీ నిరసన ర్యాలీ



6లో..

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

మొదటి పేజీ తరువాయి..

అమలు చేయడానికి అపసోపాలు పడుతుందని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత రేవంత్ సర్కార్కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. పూర్తి స్థాయిలో రైతు భరోసా, రుణమాఫీ అమలు కాకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని విమర్శించారు. పింఛన్ రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం, మహిళలకు రూ.2,500 లు, యువతులకు స్కూటీ ఎక్కడా అని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా రానున్నట్లు తెలిపారు. కేసిఆర్ రాష్ట్ర భవిష్యత్తుపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అని యావత్ ప్రజానీకం ఎదురు చూస్తున్నారన్నారు. భారీ బహిరంగ సభకు సుమారు పది లక్షల మంది ప్రజలు హాజరవుతారని, వారికోసం 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లను అందించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. సభ నిర్వహణకు భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



విదేశాల నుంచి సైతం పార్టీ అభిమానులు సభకు రానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగుర్ల వెంకన్న,గ్యాదారి బాలమల్లు, వాసుదేవ రెడ్డి, శోభన్ బాబు, సతీష్ రెడ్డి, రాకేష్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, చింతం సదానందం, కిషన్ రావు, శ్రీపతి రవీందర్ గౌడ్, మునిగడప శేషగిరి, తంగడ మహేందర్, ఎల్తూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.








## రైతుల భూ హద్దులను చెరిపేయడం దుర్మార్గమైన చర్య



మొదటి పేజీ తరువాయి..

హసన్పర్తి మండలం అనంతసాగర్ గ్రామ శివారు, హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి గ్రామ శివారు ప్రాంతాల్లోని సభా స్థలాలను స్థానిక నాయకులు, రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సభ పేరుతో కాలువలను ధ్వంసం చేయడాన్ని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సభ నిర్వహణకు అవసరమైన భూమి కంటే, ఎక్కువ భూమిని రైతుల నుండి తీసుకొని వాటిని చెడగొడుతూ బి ఆర్ ఎస్ నాయకులు రాక్షసానందం పొందుతున్నారని అన్నారు. హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, సభ కోసం విరాళాలు ఇవ్వాలని స్థానిక పారిశ్రామికవేత్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యమ పార్టీ అని గొప్పలు చెప్పుకోవడం కాదని, సభల కోసం బడా వ్యాపారవేత్తలను వాడుకోవడం దిక్కుమాలిన చర్య అని ధ్వజమెత్తారు. సరిహద్దు గ్రామాల హద్దులను అనుమతులు లేకుండా తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వెంట హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూరు ఎఎంసి వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, పో రెడ్డి మహేందర్ రెడ్డి,అశోక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 26 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఆర్ఐ వినీత్ కుమార్



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),ఏప్రిల్ 21,మేజర్ న్యూస్(సూర్య): భూమిని సర్వే చేసిన రిపోర్టును పై అధికారులకు పంపించడానికి 26 వేలు లంచం తీసుకుంటూ ఆర్ ఐ వినీత్ కుమార్ ఏసీబీ కి పట్టుబడ్డాడు. వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య బాధితుడు ఆవుల లింగయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రానికి చెందిన ఆవుల లింగయ్య తండ్రి ఆగస్టులో చనిపోవడం జరిగింది.అతని పేరుమీద గల ఎకరం ఇరవై గుంటల భూమిని లింగయ్య అతని అన్న రాజయ్య పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించు కోడానికి వారు ఫిబ్రవరి నెలలో స్లాట్ బుక్ చేసుకున్నారు. ఆ భూమిని సర్వే చేయాలని బాధితులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం చుట్టూ పలుమార్లు తిరగగా తహసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ ఐ వినీత్ కుమార్ ఈ నెల 17 న ఫీల్ సర్వే చేయడం జరిగింది.ఆ రిపోర్టును పై అధికారులకు పంపడానికి ఆర్ ఐ బాధితుడు లింగయ్య వద్ద నుంచి 30 వేలు లంచం డిమాండ్ చేయడం జరిగింది. లంచం ఇవ్వడం ఇష్టం లేక బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. అందులో భాగంగా సోమవారం బాధితుడు 26 వేలు ఆర్ఐ వినీత్ కుమార్ కు ఇస్తున్న క్రమంలో ఏసీబీ వాళ్ళు ఆర్ఐ ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.నిందితున్ని నేటి ఉదయం వరంగల్ ఏసీబీ ఆఫీసులో ప్రవేశ పెట్టి జ్యుడీషల్ కష్టడికి కూడా కోర్ట్ ఆర్డర్ ద్వారా జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. ఎనులు చేయడానికి ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్ కు కాల్ చేయాలని డిఎస్పీ సాంబయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏసీబీ సీఐ ఎల్ రాజు,ఎస్ రాజు లు పాల్గొన్నారు.

## కొండపర్తి గ్రామాన్ని సందర్శించిన గవర్నర్ సెక్రెటరీల బృందం



తాడ్వాయి ఏప్రిల్ 21మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొండపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన మసాలా తయారీ కేంద్రం ను సోమవారం గవర్నర్ సెక్రెటరీల బృందం భవాని శంకర్ ,సంయుక్త కార్యదర్శి పవన్ సింగ్, పర్సనల్ సెక్రెటరీ (ఇండియన్ ట్రైబల్ కేర్ టెస్ట్ జనరల్ సెక్రెటరీ గోవింద దాసు,రాధా కన్నయ్య దాస్ బృందం సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ గ్రామంలో ఏర్పాటు చేసిన మసాలా యూనిట్ అండ్ టైలరింగ్ సెంటర్ ను సందర్శించి సంఘం సభ్యులను వీటివల్ల ఏమైనా ఉపయోగాలు ఉన్నాయా అని వృత్తి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మధుకర్ మసాలా యూనిట్ డెవలప్ కావడానికి ఏం కావాలని పసుపు కొమ్ములు కొనుగోలు చేయడానికి అధిక వనరులు ఏర్పాటు చేయాలని అన్నారు.వృత్తి సంస్థ తరపున మసాలా యూనిట్ లో సంఘం సభ్యులకు టెక్నికల్ ట్రైనింగ్ ఇచ్చారని సంఘం సభ్యులతో పసుపు,బియ్యము పట్టే విధానాన్ని నేర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఈఈ వీరభద్రం,వృత్తి సంస్థ విలేజ్ కోఆర్డినేటర్ సూది కొండ గణేష్, గ్రామ పెద్దలు కల్తీ రమేష్, సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భానుడి ప్రతాపానికి మహిళా రైతు మృతి

తొర్రూర్ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య) : మండలం లోని చర్లపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఓ మహిళ రైతు వడదెబ్బకు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. నూతనంగా తొర్రూరు పి ఎస్ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, చర్లపాలెం గ్రామానికి చెందిన హనుమండ్ల ప్రేమలత భర్త వెంకట్రామ, నర్సింహారెడ్డి రెడ్డి అనే మహిళ రైతు, సోమవారం, ఆమె ధాన్యాన్ని, ఎండలో, ఆరబెడుతున్న, సందర్భంలో, సుమారు ఒంటిగంట సమయంలో, తీవ్ర భానుడి ప్రభావం మూలంగా, వడదెబ్బకు గురై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈ ఘటనను తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని, మహిళా రైతు మృతికి, కారణమైన విషయాలను తోటి రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, వడదెబ్బకు గురై మహిళా రైతు మృతి చెందడం చాలా బాధాకరమని, ఇలాంటి ఘటనలు జరగకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, నీడకు ఉండాలని, చల్లని పానీయాలను, ఓ ఆర్ ఎస్ లాంటి డిఐడి, వాటర్ ను, సేవించాలని, ఆమె తెలిపారు. మృతురాలి కుటుంబానికి, ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని, ఆ కుటుంబానికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తొర్రూరు మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గంజి విజయ్ పాల్ రెడ్డి, విద్యాసంస్థల చైర్మన్, హనుమండ్ల దేవేందర్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, కందాడి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా పశువులను తరలిస్తే ఉపేక్షించేదిలేదు

**గోవుల అక్రమ రవాణా చట్టరీత్యా నేరం**

**మూగ జీవాలు తరలిస్తున్న డీసీఎం వాహనం పట్టివేత**

**27 పశువులు రాంపూర్ గోశాలకు తరలింపు**

**గో అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్**



ఏటూరు నాగారం.ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని రోహిర్ క్రాస్ వద్ద ఆదివారం తెల్లవారు జామున నమ్మదగిన సమాచారం మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పశువులను తరలిస్తున్న డీసీఎం వాహనంలో నిబం. దనలకు విరుద్ధంగా పరిమితికి మించి 27 పశువులను వాటి కళ్ళు చేతులు విరిసి మూగ జీవాలకు ఎలాంటి మేత. తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా హింసించి కబేళాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో పట్టుకున్నారు. పశువులను వెటర్నరీ వైద్యుల తొ వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పశువుల సంరక్షణ కోసం భూపాలపల్లి రాంపూర్ గోశాల తరలించారు. ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐ .పి .ఎస్.ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్.ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో కలిసి రొహిరు చేక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా. చర్ల నుండి హైదరాబాద్ కు అక్రమంగా పశువులు తరలిస్తున్న. డీసీఎం వాహనా ఆపి తనిఖీ చేయగా అక్రమంగా అనుమతులు లేకుండా మూగ జీవాలు . పశువులు ఒకదానిపై ఒకటి కిక్కిరిసి కట్టివేసి మూగజీవాలకు ఆహారం (.మేత) తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 27 పశువులను చిత్రహింసలకు గురిచేస్తూ తరలిస్తుండడంతో పట్టుకున్నారు. డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారించగా. చర్ల ప్రాంతం చుట్టుపక్కల గ్రామాల వద్ద పశువులను కొనుగోలు చేసి. వాహనాలలో హైదరాబాద్ తరలించి అమ్మకాలు జరుపుతూ లాభాలు అర్జిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు .పశువులను వెటర్నరీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి రాంపూర్ గోశాలకు తరలించడం జరిగింది. అన్నారు .ఈ సందర్భంగా సిఐ. ఎస్స్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తే ఊరుకునేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని. అన్నారు. నిత్యం తనిఖీలు చేసి కట్టడి చేసిన గో అక్రమ రవాణా యాదేచ్ఛగా కొనసాగించడం చట్టరీత్యా నేరం ఈ అక్రమ రవాణాలో ఎంతటి వారు ఉన్న ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నివాసాల మీదుగా 11కేవీ విద్యుత్ తీగలు

**పొంచివున్న ప్రమాదం**



గీసుగొండ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య): ప్రమాద భరితంగా ఉన్న 11కేవీ విద్యుత్ తీగెలను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని నందా నాయక్ తండా గ్రామస్థులు కోరుతున్నారు.కాలనీ వాసుల ఇండ్ల మీదుగా సాగుతున్న విద్యుత్ తీగెలు కారణంగా ప్రమాదాలకు గురవుతున్నామని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే విద్యుత్ తీగెలను మార్చాలని,రానున్న వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ చూపి విద్యుత్ అధికారులతో మాట్లాడి 11కేవీ విద్యుత్ తీగలు అక్కడి నుండి తొలగించి,ఊరి బయట నుండి ఏర్పాట్లు చేపించేలా కృషి చేయాలని కోరారు.ఇప్పటికే 11కేవీ విద్యుత్ తీగలతో గేదెలు మృతి చెందాయని, పలువురికి విద్యుత్ షాక్ తగిలిందని వారు తెలిపారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



గణపురం రూరల్ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ సూర్య :కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు భూపాలపల్లి పోలీస్ శాఖకు చెందిన ఆరెల్లి విష్ణువర్ధన్ లలిత దంపతుల కుమారుడు రుద్రాన్స్ వర్ధన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం దాన బస్తాలను అందజేశారు. మొదట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## సీసీ కెమెరాల నిర్వహణ

**పంచాయతీ కార్యదర్శులే చూసుకోవాలి**

**మండల ప్రజావాణిలో ఎస్ఐ రేఖ అశోక్ విజ్ఞప్తి**



గణపురం రూరల్ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల నిర్వహణ ఆయా పంచాయతీ కార్యదర్శులు చూసుకోవాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ విజ్ఞప్తి చేశారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్ఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీల సెక్రటరీలువారి గ్రామాల్లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అనే విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించాలని కెమెరాల నిర్వహణ బాధ్యత వారిదేనని తెలిపారు. మొత్తం సీసీ కెమెరాల మానిటర్లు గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఆఫీసులోనే ఏర్పాటు చేయడం జరిగిందని అందరు గ్రామపంచాయతీ సెక్రెటరీలు తప్పనిసరిగా సీసీ కెమెరాల పనితీరును ప్రతిరోజు పర్యవేక్షించాలని ఎస్ఐ అశోక్ విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం

**సిపిఎస్ రద్దుచేసి..ఓపిఎస్ ను తీసుకువస్తాం**

**త్వరలోనే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు**

**ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి**

**శాయంపేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు**



గీసుగొండ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ప్రభుత్వానికి,ఉద్యోగ – ఉపాధ్యాయ– పెన్షనర్ల సంఘాలకు మధ్య వారధిగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి తెలిపారు.సోమవారం గీసుకొండ మండలం శాయంపేట హవేలీ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ శాయంపేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విధుల్లో చేరినప్పటి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతున్నానని, పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు.ఈ పాఠశాలను ఎట్టిపరిస్థితుల్లో మర్చిపోనని ,తన వంతు సహాయ సహకారం అందిస్తానని తెలిపారు.స్కూల్లో ఉపాధ్యాయులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించే బాధ్యత తాను తీసుకొని ముందుకు పోతానని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు కోరుతున్న సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తానని,ఉపాధ్యాయులకు హెల్త్ కారడ్స్ ఇప్పించే బాధ్యత తీసుకుంటానని,సర్వీసు రూల్స్, కేజీవీబీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్,త్రీ వన్ సెవెన్ జీవో రద్దు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈదునూరి రవీందర్ రెడ్డి, మందల తిరుపతి రెడ్డి,మహమ్మద్ గఫార్,పలిత శ్రీహరి,ఎస్ ఎల్ టి ఓ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్,మండల అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి మార్త శ్రీనివాస్,సంగెం మండలం అధ్యక్షులు గజ్జల విజయకుమార్,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాజేశ్వరి,రిటైర్డ్ డి.ఎస్.పి నరసయ్య,ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు,విఠోబ,రిటైర్డ్ వెంకటేశ్వర్ రెడ్డి,పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్ గాలి స్రవంతి,కోమలత,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకట్రావు జ్యోష్ణ ప్రభ,పుష్పలత,జిల్లా కార్యదర్శి ఫరీద్ మండల ఉపాధ్యక్షురాలు మాలతి, సెక్రెటరీ రవికర్ బాబు,మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హనుమకొండ ప్రధాన న్యాయమూర్తికి బార్ వీడ్కోలు

వరంగల్ లీగల్: ఏప్రిల్ 21 :మేజర్ న్యూస్ (సూర్య) జయశంకర్ భూపాలపల్లి ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయిన హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబుకు హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు సోమవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు సేవలను కొనియాడారు. టెన్ కోర్టుల నూతన భవనం లోని కక్షిదారుల వెయిటింగ్ హాల్లో ప్రధాన న్యాయమూర్తికి వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయగా , వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి విబి నిర్మల గీతాంబా సహా రెండు జిల్లాల్లోని అదనపు జిల్లా కోర్టుల న్యాయమూర్తులు, సబ్ కోర్టు న్యాయమూర్తులు, మెజిస్ట్రేట్ లు ,ప్రభుత్వ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పలువురు సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.



# భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి



## భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ 'భూ భారతి' చట్టంతో న్యాయం

### పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





పాలకుర్తి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ సూర్య: భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం 'భూ భారతి' చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. సోమవారం, జిల్లాలోని పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లోని రైతు వేదికల్లో భూ భారతి – ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినీ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యురాలు మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ధరణిలో పలు భూ సమస్యల పరిష్కారానికి అవకాశాలు లేవని, అలాంటి ఈ భూ భారతి చట్టం కింద ఎటువంటి భూ సమస్యలు అయినా సరే ఖచ్చితంగా పరిష్కారమవుతాయని తెలిపారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలను తొలగించి, రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందన్నారు. రైతులు తమ భూములకు సంబంధించి పూర్తి సమాచారం అందించడంతో పాటు, అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నూతనంగా నమోదు చేస్తారన్నారు. ఈ చట్టం అమలుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్₹ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం దిశగా ఈ భూ భారతి చట్టంలో ఎలాంటి అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందని తెలిపారు. అదే ఈ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రథమంగా ఈ చట్టంలోని సెక్షన్ – 4(4) ప్రకారం ఎవరైనా రైతుల భూమికి సంబంధించి రికార్డులో లేకున్నా, తప్పుగా ఉన్నా, రికార్డు వేరే పేరు మీద ఉన్నా కానీ, లేదంటే సర్వే నంబర్ మారిపోయినా, అటువంటి సమస్య కలిగిన వారు తహసీల్దార్ లకు దరఖాస్తు చేసుకొని, ప్రతిపక్ష వ్యక్తిపై అప్పీల్ చేసుకుంటే, ఈ మేరకు వారిని విచారించి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ చట్టం ద్వారా సేల్ డీడ్ కింద పూర్తి వివరాలను ప్రస్తావించవచ్చని, భూముల సర్వే మ్యాపు, సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని, రెండంచెల అప్పీల్ పద్ధతి భూ భారతిలో ఉందని, భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయకపోతే 31వ రోజు స్వయంచాలికంగా మ్యుటేషన్ జరుగుతుందని తెలిపారు. నిషేధిత భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములన్నింటికి భూ భారతిలో పరిష్కారానికి అవకాశం ఉందని వెల్లడించారు. అంతకు ముందు సదస్సుకు వచ్చిన రైతులు, తమ సందేహాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ క్రమంలో గ్రామ స్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో, భూ నక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వారు వివరించారు. అవగాహన సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, ఆర్డీఓ వెంకన్న, ఎంపిడిఓ రాములు, తహసీల్దార్ లు నాగేశ్వరచారీ, చంద్రమోహన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 21 మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ప్రజల సమస్యలను నేరుగా ప్రభుత్వ అధికారులకు తెలియజేసి, సత్వరమే పరిష్కరించేందుకు రూపొందించిన ప్రజాసంబంధ కార్యక్రమమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 52 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ప్రజావాణి ప్రధాన ఉద్దేశ్యం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి, త్వరితగతిన పరిష్కారం చేయడమే అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారు లు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## ధాన్యం కొనుగోళ్ల పరిశీలన

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

కొడకండ్ల, ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ సూర్య: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారం జిల్లాలోని కొడకండ్ల మండల పరిధిలో గల వ్యవసాయ మార్కెట్ లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అకాల వర్షం కారణంగా ఏమైనా ధాన్యం తడిసిన ఎడల ప్రభుత్వ మద్దతు ధరకే కొనుగోలు చేస్తామన్నారు.



ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అలాగే ధాన్యం తేమ శాతాన్ని పర్యవేక్షించి, సంబంధిత ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ క్రమంలో రానున్న రోజుల్లో జిల్లాకు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో రైతులు కళ్లాల్లోని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈదురు గాలికి ఎగిరిపోకుండా టార్పాలిన్లను పకడ్బందీగా ధాన్యం కుప్పలపై కప్పాలని సూచించారు. అదే విధంగా ఎక్కువ రోజుల వరకు ధాన్యాన్ని



కేంద్రాల్లోనే పెట్టుకోకుండా నిర్దిష్ట తేమ శాతం రాగానే కొనుగోళ్లు పూర్తిచేసి, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, లారీలు అందుబాటులో ఉంచుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. కేంద్రాల పర్యవేక్షణలో ఆర్డీఓ వెంకన్న, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రైతుల మేలుకోసమే ప్రజాపాలనలో చారిత్రక మార్పు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 21 మేజర్ న్యూస్: రైతుల మేలుకోసమే ప్రజాపాలనలో చారిత్రక మార్పుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నూతన భూ భారతి చట్టంతో భూముల హక్కులు భద్రంతో పాటు భూ సమస్యలు సత్వర పరిష్కారవుతాయని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏ.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టం అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత భూమి ప్రజలకు మరొక తల్లి తండ్రని భూమికి అన్ని హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, రెవెన్యూ అధికారులు పనిచేయడం లేదని అసత్య ప్రచారం చేసి ప్రజల్లో అధికారులను చులకన చేసారని తెలిపారు. ధరణి వల్ల పట్టాలు కాక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. గత ప్రభుత్వహాయంలో ధరణి పేరుతో ప్రజల భూములను దగా, దోపిడీ చేశారని, అనేక అక్రమాలు చేసి, వాళ్ళ

**భూముల సమస్యల సత్వర పరిష్కారానికే భూభారతి**

**గతంలో ధరణితో రైతులు విసిగిపోయారు**

**విసిగిపోయిన రైతులు రెవెన్యూ అధికారులపై పెట్రోల్ పోసే పరిస్థితి ఏర్పడింది**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూభారతి సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి**



కడుపులు నింపుకున్నారు తప్ప పేదలకు న్యాయం చేయలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేసి రైతులకు న్యాయం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం, రైతులకు ఒక ఆదర్శవంతమైన చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. భూ మాత చట్టాన్ని 9 మంది సీనియర్ అధికారులతో కమిటీ వేసి భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో అధ్యయనం చేసి కష్టపడి ప్రజలకు అనుకూల మైన చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. ధరణి వల్ల రైతులు కార్యాలయాలు చుట్టూ తిరిగి విసిగి వేసారి,



అధికారుల మీద పెట్రోల్ పోసిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ధరణి వల్ల ప్రజలు నానా అవస్థలు పడ్డారని తెలిపారు. కొత్తపల్లి గ్రామంలో సుమారు 70సంవత్సరాలు నుండి సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు, పాస్ బుక్ రాకపోవడం వల్ల రైతు బంధు, రైతు బీమా, బ్యాంక్ రుణాలు రాక అమ్ముకుందామంటే రిజిస్ట్రేషన్ లేక పేద రైతులు అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ₹ ప్రజల భూములకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు తెలిపారు. గతంలో అసైన్ మెంట్ కమిటీ ఉండేదని దరణి వచ్చిన తరువాత గత ప్రభుత్వం అట్టి కమిటీని రద్దు చేసి, ఇష్టానుసారంగా నమోదులు చేశారని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూమికి భూధార్ కార్డు జారీ చేయనున్నట్లు తెలిపారు. దీని వల్ల అన్ని రికార్డులు పకడ్బందీగా నమోదు చేయబడతాయని తెలిపారు. 12 నుండి సాగులో ఉంటే విచారణ నిర్వహించి పట్టా ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు ఒకటి ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేదలు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇచ్చే విధంగా భూ భారతిలో వెసులుబాటు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, తహసిల్దార్ శ్రీనివాసులు, సింగిల్ విండో చైర్మన్ మేకల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన మోరంచ వాగు వంతెన పనులు పూర్తి చేస్తాం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి**

**వంతెన నిర్మించే ప్రాంతం పరిశీలన**



గణపురం రూరల్ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ సూర్య:వెల్తుర్లపల్లి క్రాస్ రోడ్డు నుండి సీతారాంపూర్ వెళ్లే మోరంచవాగు వంతెన నిర్మాణ పనులు



వేగవంతంగా పూర్తి చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం పరకాల ఎమ్మెల్యే రేపూరి ప్రకాశ్ రెడ్డి , జిల్లా ఉన్నతాధికారులతో కలిసి వంతెన నిర్మించే స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ వర్షాల వల్ల మోరంచ వాగు ప్రవహించి వాగవతలి గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉండేదని చాలా సంవత్సరాలుగా ఈ సమస్య ఉందని అన్నారు.గత ప్రభుత్వాలకు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని ఈ సమస్య పరిష్కారం కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రిడ్జి నిర్మాణం కోసం 15 కోట్లు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఈ నిర్మాణ పనులను నాణ్యతతో పాటు త్వరి తగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వాగు అవతలి గ్రామాలకు రాకపోకలు రవాణా సౌకర్యాలు సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారు లు, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్ .డబ్ల్యూ. ఎస్ అధికా రులు, మిషన్ భగీరథ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్ లు అందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు జూన్ మొదటి వారంలోగా నాణ్యమైన యూనిఫామ్ లు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి లతో కలిసిడి ఆర్ డి ఓ కౌసల్యా దేవి డిఇఓ జ్ఞానేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు ఎంఈఓ లు, ఏపీఎంలు, జిల్లా సమాఖ్య, మెప్మా సభ్యులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తాగునీరు, విద్యుత్, కిచెన్, భోజనశాల, ప్రహరీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు. యూనిఫాంలో తయారీ ప్రక్రియ వేగవంతం చేసి మే 20 తేదీలోగా సిద్ధం చేసేలా సమన్వయంతో పని చేయాలన్నారు. సమావేశంలో డిఆర్ ఎం రేణుక, ఏవో రామచంద్రరావు ఎడిఎంసీ వహీదా, టీఎంసీ రమేష్ , సి ఓ లు ఆర్ పి లు,స్టచింగ్ ఎస్ హెచ్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కదంతొక్కిన ముస్లింలు



నూతన వక్ఫ్ చట్టం రద్దుకై భారీ నిరసన ర్యాలీ

ర్యాలీ లో పాల్గొన్న సెక్యులర్ పార్టీలు

ముస్లింలు,నూరు భాషాలతో జనసంద్రమైన రోడ్లు

వేలాదిగా కదిలి వచ్చినా ముస్లిములు

ర్యాలీలో రెప రేపలాడిన త్రివర్ణ పతాకం

నల్ల జెండాలు, రిబ్బను తో నిరసన తెలిపిన ముస్లిములు

ర్యాలీలో దర్శనమిచ్చిన అంబేద్కర్ చిత్రపటాలు

శాంతియుత ర్యాలీలో కనిపించిన ముస్లిముల క్రమశిక్షణ

కృతజ్ఞతలు తెలిపిన జిల్లా వక్ఫ్ పరిరక్షణ కమిటీ



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి ఏప్రిల్ 21,మేజర్ న్యూస్ (సూర్య): వక్ఫ్ సవరణ చట్టం ఉమ్మీద్ ను రద్దు చేయాలని కోరుతూ జిల్లా వక్ఫ్ బోర్డు పరిరక్షణ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ లో సోమవారం నల్ల జెండాలను చేతబూని, జాతీయ జెండా రెపరెపలాడగా, అంబేద్కర్ చిత్రపటాలతో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ముస్లింలు సాంప్రదాయ దుస్తులను ధరించి మహబూబియా మసీదు, తహసిల్దార్ సెంటర్ నుండి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, మదర్ థెరిసా సెంటర్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వరకు శాంతియుతంగా నిరసన ర్యాలీలు నిర్వహించారు.ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో ముగిసిన ఈ ర్యాలీ యందు సెక్యులర్ పార్టీల బాధ్యులు, వివిధ సంఘాల బాధ్యులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వము చట్టం రూపంలో తీసుకొని వచ్చిన నూతన వక్ఫ్ బోర్డ్ ఉమ్మీద్, వక్ఫ్ భూములు, ఆస్తులు, ఖజానా ను ముస్లింల నుండి లాక్కునుటకు ఉద్దేశించినదని దీనిని రద్దు చేసేంతవరకు ఏ ఒక్కరు కూడా విశ్రాంతి తీసుకోరాదని తెలిపినారు. వక్ఫ్ ముస్లింలకు దానం రూపంలో సంక్రమించిన ఆస్తి అని దానిపై ఆంక్షలు పెట్టి ముస్లింల ఆర్థిక మూలాలను నాశనం చేస్తున్నదని పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు లో ముస్లింయేతరులకు సభ్యులుగా అవకాశము కల్పించడం ద్వారా వారి నిర్ణయ అధికారానికి భంగాన్ని కలిగిస్తున్నదని అన్నారు. వక్ఫ్ యూజర్ పై పూర్తి హక్కులను వక్ఫ్ బోర్డుకే ఇవ్వాలని అన్నారు. వక్ఫ్ ఆస్తుల పత్రాలను కోరడం లేకుంటే స్వాధీనం చేసుకొని ఇతరులకు కట్టబెట్టాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. ఇకనైనా ముస్లిములు మేలుకో లేకపోతే మునుముందు వారి అస్తిత్వానికే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. అందుకే ముస్లింలందరూ నేడు రోడ్లపైకి వచ్చి నూతన వక్ఫ్ బోర్డు చట్టాన్ని రద్దు చేయవలసిందిగా కోరుతున్నారన్నారు.ఈ ర్యాలీలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, బి. ఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు కవిత, మహబూబాద్ మాజీ శాసనస భ్యులు శంకర్ నాయక్ తో పాటు అజయ్ సారధి, సూర్నపు సోమయ్య, గుగ్గిళ్ళ పీరయ్య, బహుజన వాది డాక్టర్ వివేక్, డోలి సత్యనారాయణ, నూరు భాషా సంఘం బాధ్యులు మహిపాష, నాజర్ ,బిజెపి మినహా అన్ని పార్టీల అధ్యక్షులు ప్రజా సంఘాలు ,కుల సంఘాల అధ్యక్షులు, వివిధ అసోసియేషన్ల బాధ్యులు ర్యాలీలో పాల్గొని ప్రసంగించినారు.ఈ ర్యాలీ యందు పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి జిల్లా వక్ఫ్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఇక్బాల్ కృతజ్ఞతలు తెలుపుతూ మున్ముందు చేపట్టబోయే ప్రతి కార్యక్రమంలో కూడా అందరూ ఇలాగే సహాయ సహకారాలు అందజేయాలని కోరినారు .ఈ కార్యక్రమంలో కమిటీ అడ్వైజర్ సభ్యులు మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ ఖలీల్ తో పాటు ముక్తి అలంజీర్, అబ్దుల్లాతీఫ్, అహ్మద్ రజ్వీ, హమీద్, జాఫర్.. కమిటీ సభ్యులు మహమ్మద్ వాహీద్, రహీం, యాకుబ్ పాషా ,జాకీర్, ఇబ్రహీం,ఆసిఫ్ అలీ,ఖలీల్, ఫజల్ , అప్సర్, యూసుఫ్, రహీం ,ఇస్మాయిల్, ఖాజా పాషా ,బాబు ,జాకీర్ ,చాంద్ పాషా, అల్తాఫ్ హుస్సేన్, రియాజ్, నజీర్, అక్రమ్, ఉస్రాన్, జావేద్ ,ముక్తార్ అలీ, అస్లం ,ముబీన్, మునీర్ ,ఇన్నా తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా

# కలెక్టర్, సబ్ కలెక్టర్ లకు సన్మానం



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 21 మేజర్ న్యూస్: జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ యమాంక్ సింగ్ లకు పుష్ప గుచ్చాలు అంద జెసి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఇతర శాఖల అధికారులు కలెక్టర్ కార్యా లయంలో సివిల్ సర్వీసెస్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం ప్రజా పరిపాలనలో ఉన్నత ప్రమాణాలను నిర్ధారించడమే కాకుండా, ప్రజలతో సాన్నిహిత్యాన్ని పెంపొందించడం, సమర్ధవంతమైన పాలన అందించడమని తెలిపారు. 1947లో సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఈ దినోత్సవాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21వ తేదీన జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం జరుపుతారని ఆయన తెలి పారు. యువత సివిల్ సర్వీసెస్ వైపు. మొగ్గు చూపాలని, ప్రజా సేవలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిట్ట చివరి లబ్దిదారులకు చేరేలా అందరం కృషి చేయాలని ఆయన సూచించారు. సేవల్లో ప్రజల మన్నన లు పొందాలని అదే ఉద్యోగి జీవితానికి ధన్యత అని తెలిపారు.ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, టీఎన్జీఓ రాష్ట్ర కార్యదర్శి షఫీ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

శాయంపేట మండల కేంద్రంలో భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



శాయంపేట, ఏప్రిల్ 21 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా పరిధిలోని శా యంపేట మండల కేంద్రంలో భూభారతి చట్టం రైతుల చుట్టం అవగాహన సదస్సును నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్న అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని భూ సమ స్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం లోని మార్గదర్శకాలు, వాటి వివరాలను పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు తాము ఎదుర్కొంటున్న భూ సమస్యలను ఎమ్మెల్యే కలెక్టర్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు ప్రజలు అడిగిన ప్రశ్నలకు ఆర్డీవో సమాధానమిచ్చారు. అనంతరం అవగాహన సదస్సులో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ధరణి పోర్టల్ తో ప్రజలకు రైతులకు మేలు జరగలేదని అన్నారు. ధరణి పోర్టల్ వలన రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారంలోకి వచ్చాక దాని స్థానంలో భారతి చట్టాన్ని తీసుకొస్తామని ఆనాడు ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ఒక కమిటీని వేశారని, దేశంలోని ఎనిమిది రాష్ట్రాలలో పర్యటించి సులువుగా ఉండే విధంగా భూభారతి చట్టాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఆవిష్కరించడం జరిగిందన్నారు. రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం ద్వారా అధికారులకు అవకాశం లభించిందన్నారు. 30 రోజులలో తహ సిల్దార్ భూ సమస్యను పరిష్కరించకపోతే 31వ రోజు అధికారికంగా ఆ సమ స్యకు పరిష్కారం లభించినట్లేనని అన్నారు. భూ అంశాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసిల్దార్, ఆర్డిఓ, కలెక్టర్, ఆపై సీసీఎల్ఏ కు తెలియజేయవచ్చన్నారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి వరంగల్ లో సీసీఎల్ఏ ను ఏర్పాటు చేసే ఆలోచనతో ప్రభుత్వం ఉంద న్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రికార్డుల్లో తప్పులను సవరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు అప్పీల్ చేసుకునే అవకాశం భూభారతి చట్టంలో ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న సాదా బైనామాలను కూడా ఆర్డీవో స్థాయిలో విచారణ చేసి పాసుబుక్కులు కల్పించే అవకాశం ఈ చట్టం ద్వారా లభిస్తుందన్నారు. వారం పది రోజుల్లో ఆన్లైన్ ద్వారా రైతులు ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ, సంబంధిత శాఖ అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్నారు.





## భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక

# భూ భారతి నూతన చట్టం



### అప్పీల్ చేసిన ప్రతీ ఒక్కరికీ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం ప్రకారం పక్కాగా న్యాయం

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

కొత్తగూడ, ఏప్రిల్ 21 (మేజర్ న్యూస్ (సూర్య ): భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ – 2025, చట్టం ఆన్నారు జిల్లా కలెక్టర్ అద్వైత్,కుమార్,సింగ్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి – చట్టం 2025, అవగాహన సదస్సు సోమవారం రోజున కొత్తగూడ మండల కేంద్రంలోని రైతువేదిక లలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ)






కె.వీరబ్రహ్మంచారి,రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణ, స్థానిక తహసిల్దార్ రమాదేవి, ఎంపిడిఓ రవీంద్రప్రసాద్ బి.అప్పారావు, తదితరు లు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు,ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని ప్రతి భూ సమస్య సులభంగా పరిష్కారం కోసం ఈ పోర్టల్ చాలాఉపయోగపడుతుందని, గతంలో చిన్న చిన్న భూ విషయాలు, సమస్యలు పరిష్కారం కోసం తమ పరిధిలో లేక అనేక ఇబ్బం దులు ఏర్పడేవన్నారు, ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేయడం జరిగిందని, రైతు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులకు కేటాయిం చిన సమయంలో రైతుల దరఖాస్తు కు సమాధానా లు పరిష్కారం చూపే విధంగా ఈ కొత్త చట్టం ఉంటుందని అన్నారు, పూర్తిగా న్యాయమైన భూ సమస్యలను ప్రభుత్వం సూచించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం పరిష్కారం చేయుటకు పూర్తి అధికారాలు గ్రామ అధికారి తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి కలెక్టర్ స్థాయి లలో ఇప్పుడు వర్తిస్తుందని రైతులు ఎలాంటి భూ సమస్యలకైనా అప్పీల్ ద్వారా హక్కును పొందే స్వేచ్ఛ రైతులకు ప్రజలకు ఉంటుందని అన్నారు,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి మాట్లాడుతూగత ధరణి పోర్టల్ ద్వారా సామాన్య రైతులకు రెవెన్యూ అధికారులు న్యాయం చెయ్యలేక పోయారని, ప్రతి చిన్న విషయానికి సివిల్ కోర్టులకు వెళ్ళే వారని, కొందరు రైతులు కోర్టుకు వెళ్లే అంత ఆర్థిక స్తోమత లేకపోయేసరికి భూ సమస్యలను అలానే వదిలివేసారని, గుర్తుకు చేశారు, ప్రస్తుత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గొప్ప వేదిక కల్పించిందని, (జీపిఓ) గ్రామ స్థాయిలో ఒక్క అధికారిని నియమించి వారస్వతం, ఏజెన్సీ భూ హద్దులు తదితర అంశా లపై వారికి నిర్దేశించిన సమయంలో కచ్చితంగా న్యాయం జరిగే విధంగా ఈ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం తీసుకుంటుందని అన్నారు.రైతులు అడిగిన సమస్యల పై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అప్పీల్ చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయడానికి ఆర్ ఓ ఆర్ చట్టం పనిచేస్తుందని రైతులకు కచ్చితంగా మేలు జరుగుతుందని తెలిపారు, ఈ అవగాహన సదస్సులో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఏఐ విద్యా బోధన

### ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించండి

### జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్

వర్ధన్నపేట, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కంప్యూటర్ ఆధారిత విద్యను బోధించేందుకు ప్రభుత్వం కంప్యూటర్లను అందజేయడం జరుగుతుందని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ అన్నారు. సోమవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద పిఎంశ్రీ ప్రాథమిక పాఠశాలలో (ఏఐ ) ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ ను ఏఎంఓ సుజన్ తేజ, డిసిఈబి సెక్రటరీ గారే కృష్ణమూర్తి , ఎంఈఓ మామునూరు శ్రీధర్ లతో కలిసి



ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఇఓ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఇంటెలిజెన్స్ ఆర్టిఫిషియల్ కంప్యూటర్ ఆధారిత విద్యను బోధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని 50మందికి పైన ఉన్న విద్యార్థుల పాఠశాలకు ఐదు కంప్యూటర్లతో కూడిన ల్యాబ్ ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఏఐ ఆధారిత కంప్యూటర్ విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి తమ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు



ప్రావీణ్యం కలిగిన అనుభవ విజ్ఞులైన ఉపాధ్యాయులతో టెక్నాలజీకి అనుకూలంగా విద్యను బోధించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు ఉచితంగా రెండు జతల యూనిఫామ్, మధ్యాహ్నం నాణ్యమైన భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో కావాల్సిన మౌలిక వసతులు సమకూర్చడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సర్కార్ బడులపై ప్రత్యేక దృష్టి సారించి కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని డీఈవో జ్ఞానేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం విజయ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఝాన్సీ రాణి, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.





## బీజేపీ పథకాలు ప్రజలకు వివరించాలి

### పరకాల నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి - డాక్టర్ కాళిప్రసాద్ రావ్

### 15వ డివిజన్ లో పలు పార్టీలనుండి బీజేపీలో చేరికలు

గీసుగొండ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య): బీజేపీ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించాలని బీజేపీ పరకాల ఇంచార్జి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు అన్నారు.బీజేపీ15వ డివిజన్ అధ్యక్షులు ల్యాదల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం గొర్రెకుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.పగడాల కాళీప్రసాద్ రావ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్ రావ్ మాట్లాడుతూ మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని,కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని తెలిపారు.బీజేపీ ప్రభుత్వం పరిపాలనకు ఆకర్షితులై ఇతర పార్టీ నుంచి బీజేపీ లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు,యువత భారీ సంఖ్యలో కాళి ప్రసాద్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.నూతనంగా పార్టీలో చేరిన కార్యకర్తలకు డా.కాళీప్రసాద్ రావ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బిల్లా రమేష్,లెంకపెల్లి స్వామి, మల్లికార్జున్, గిరిధర్,పాలకుర్తి రాజేష్ గౌడ్,పిల్లల రవీందర్ గౌడ్,గుండబోయిన రంజిత్,జెల్ల నాగరాజు,కందుల రవివర్మ, నేరెడ్ల రాములు,బందెల రేణుక, ల్యాదల్ల శ్యామ్,సంధ్య,కొట్టె ప్రశాంత్,భవాని, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.పార్టీలో చేరినవారిలో పొగాకు అర్జున్,ముక్కెర విజయ్,పాలకుర్తి రవీందర్ గౌడ్,కందుల లక్ష్మారెడ్డి,ఇండ్ల శి,పిల్లల శివ,కావ్య, మమత,నిర్మల,చైతన్య, సుజాత, సునీత కాసాని పూర్ణ చందర్ ఉన్నారు.కాగా గ్రామంలో పునః ప్రతిష్ట చేస్తున్న శివాలయాన్ని కాళీ ప్రసాద్ రావ్ సందర్శించి నిర్మాణం గురించి కమిటీ సభ్యులను,గ్రామ పెద్దలను అడిగి తెలుసుకున్నారు.

## రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే

# భూభారతి చట్టం





### రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు

### ధరణి పోర్టలు తో రైతులు మోసపోయారు

### భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి, ఏప్రిల్ 21,(మేజర్ న్యూస్ సూర్య): రైతుల భూ సమస్యలను పరిష్కరించడం కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని ఈ భూభారతి చట్టం రైతులకు చుట్టమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రం లోని రైతు వేదిక భవనంలో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో రైతుల అన్ని భూ సమస్యలు తీరుతాయని అన్నారు. గత పాలకులు చేసిన ధరణి చట్టంతో రైతులు మోస పోయారని దుయ్యబట్టారు.భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలు తొలగించి రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందని చెప్పారు. రైతులు తమ భూములకు సంబంధించి పూర్తి సమాచారం అందించడంతో పాటు, అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నూతనంగా నమోదు చేస్తారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మానస పుత్రికగా భూ భారతి నిలుస్తుందన్నారు. రైతులు ఎలాంటి అనుమానాలు లేకుండా భూమి వివరాలను



అధికారులు చేపడుతున్న సర్వేల్లో సరిగ్గా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ చట్టం అమలుతో భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు స్థానం ఉండదన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం రైతుల భవిష్యత్తు కోసమేనని అన్నారు.ఈ సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై, వారి సందేహాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు గ్రామ స్థాయిలో సర్వేలు ఎలా జరుగుతాయో, భూ నక్షా పునర్నిర్మాణ ప్రక్రియ ఎలా ఉంటుందో వివరించారు.ఈ అవగాహన సదస్సులో వివిధ శాఖల అధికారులు, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ ఏవో వీరభద్రం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, డైరెక్టర్ కాజా మియా పిఏసిఎస్ చైర్మన్ రాయపర్తి కుందూరు రామచంద్రారెడ్డి, నాయకులు ప్రజాప్రతితులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సత్య శారద

రాయపర్తి ఏప్రిల్ 21(మేజర్ న్యూస్ సూర్య): డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం మండలం కేంద్రంతో పాటు మండలంలోని కొత్తూరు గ్రామంలో పర్యటించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితంగా పూర్తి చేయుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ బేస్మెంట్, రూఫ్ లెవెల్ లెవల్ లలో ఉన్న నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు నిర్మాణం పూర్తయిన పనులకు బిల్లులు చెల్లింపు చేయడం జరిగిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హోసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, టీజి ఈడబ్ల్యూఐడిసి డీఈ రామిశెట్టి రవీందర్ రెడ్డి, ఏఈ కామిశెట్టి మురళీకృష్ణ, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోతు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



పరకాల, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ సూర్య: పరకాల వ్యవసాయ మార్కెట్ లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సోమవారం తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్ల పై నిర్వాహకులు, స్థానిక రైతులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడారు. గత సీజన్లో సన్నధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు వచ్చాయా అని రైతులను కలెక్టర్ అడుగగా వచ్చాయని రైతులు సమాధానమిచ్చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



## సరస్వతి పుష్కరాల విజయవంతానికి సమిష్టి కృషి చేయాలి

### అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 21 మేజర్ న్యూస్: సరస్వతి పుష్కరాల విజయవంతానికి సమిష్టి కృషి చేయాలని అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యా లయంలో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, దేవాదాయ శాఖ, ఆర్టీసీ తో పాటు వివిధ శాఖల అధికారులతో పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు ఇప్పటికే పనుల షెడ్యూల్ ఇచ్చినట్లు తెలిపారు. ఆ షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్దేశిత అన్ని పనులు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో పుష్కర ఏర్పాట్లు విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గోదావరి నదిలో నీటి సామర్థ్యం నిశితంగా గమనిస్తూ ఉండాలని తెలిపారు. గడిచిన 21 రోజుల నుండి నీటి సామర్థ్యాన్ని పరిశీలిస్తున్నామని, 13 సెంటి మీటర్లు నీరు తగ్గినట్లు తెలిపారు. గత మే నెలలో



గోదావరి నీటి మట్టం 94 మీటర్ల 540 సెంటి మీటర్లు ఉన్నట్లు తెలిపారు. నీటి సామర్థ్యాన్ని పర్యవేక్షణ చేస్తుండాలని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు పంపాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్, డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హార్ నాయక్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ , దేవస్థాన కార్యనిర్వాహణాధికారి మహేష్, దేవస్థానం డిఈ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



కాళేశ్వరం ఏప్రిల్ 21 (మేజర్ న్యూస్ సూర్య): ఢిల్లీలో జరిగిన జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ జాతీయ కార్యక్రమానికి హాజరై ఢిల్లీ పర్యటన విజయవంతంగా ముగించుకొని కాలేశ్వరం వచ్చిన మహాదేవపూర్ మహిళ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బందెల సత్తమ్మను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కామిడీ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాపు మహిళ కాంగ్రెస్ నాయకురాలు పాల్గొన్నారు.

## ఘనంగా తిరుమల నాథుని పదహారు పండుగ



స్టేషన్ ఘనపూర్, మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీ తిరుమల నాథ స్వామి ఆలయంలో స్వామీ వారి పదహారు పండుగ సోమవారం ఘనంగా నిర్వహించారు. పదహారు పండుగ కార్యక్రమం పూజారి రామానుజచార్యులు, శేషాచార్యులు, నరేషాచార్యుల వేద మంత్రాల నడుమ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విగ్రహదాత సరాబు ఆంజనేయులు అరుణ దంపతులు, యాదా శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు, గౌరిశెట్టి శ్రీనివాస్, కౌడ లక్ష్మీనారాయణ, నాగబండి వెంకట్రాం నర్సయ్య, చిలువేరు వెంకటేశ్వర్లు, బజ్జూరి కుశల్, శాగ తిరుపతి,చంద్రకళ, రాజా ,గీత, లక్ష్మి, హేమలత తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి



గణపురం రూరల్ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ సూర్య: పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కోసం తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ లో చేపట్టే పెన్షనర్స్ ధర్నాను జయప్రదం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం పెన్షనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ నాలుగు విడుతలుగా బకాయి ఉన్న కరువు భత్యం వాయిదాలను వెంటనే చెల్లించాలని, వేతన సవరణ (పీఆర్సీ) మానిటరీ బెనిఫిట్స్ వెంటనే అమలు చేయాలని, బిస్వాల్ కమిషన్ సిఫార్సు మేరకు 20 సంవత్సరాల సర్వసుకు పూర్తి పెన్షన్ చెల్లించాలని, 4 మార్చి 2024 నుండి రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు వెంటనే పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 29న ఇందిరాపార్క్ లో జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొని విజ యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జనగాం కరుణాకర్ రావు, కృష్ణమూర్తి, బోనాల శంకర్, రామారావు, భద్రయ్య, తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారంటీలతో మోసం చేసిన కాంగ్రెస్

**ఉద్యమకారులకు ఇస్తామన్న 250 చ.గజాల స్థలం ఏమైంది**

**16 నెలల్లోనే కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత**

**స్థానిక ఎన్నికల్లో ఓటు బ్యాంకు కోసమే రాజీవ్ యువ వికాసం స్కీమ్**

**మళ్ళీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్న ప్రజలు**

**రానున్న స్థానిక ఎన్నికలో బీఆర్ఎస్ సత్తా చాటుతుంది**

**27న జరిగే బీఆర్ఎస్ రజోత్సవ సభను విజయవంతం చేయాలి**

**తెలంగాణ ఉద్యమకారుడు,**

**ఏనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ - గుర్రం రఘు**



గీసుగొండ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య): గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో దగా చేసిందని తెలంగాణ ఉద్యమకారుడు,ఏనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ గుర్రం రఘు విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాపాలన పేరుతో మోసం చేస్తుందని ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ వికాసం పేరుతో ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామని,ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటుచేస్తామని ఇచ్చిన హామీ ఎటుపోయిందని ప్రశ్నించారు.ఐదు లక్షల కాదు కదా ఐదు రూపాయలు ఇవ్వకుండా కాంగ్రెస్ పాలకులు సంబరాలు ఎందుకు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. అధికారం లోకి వచ్చి 16 నెలలు కావస్తున్న ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు.ఆరు గ్యారెంటీల్లో అన్ని వర్గాల వారిని దగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.యువ వికాసంలో రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్క ఇంటర్నేషనల్ స్కూల్కు శంఖుస్థాపన చేశారా అని ప్రశ్నించారు.రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు,మహిళలకు నెలకు రూ. 2,500, వృద్ధులకు రూ.4 వేల పింఛన్, యువతకు రూ.5 లక్షల విద్యాభరోసా, నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి హామీలను అమలు చేయకుండా ప్రజలను వంచించారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన పింఛన్ కాంగ్రెస్ కొనసాగిస్తుందని అన్నారు.రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓట్ల కోసం బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల పేరుతో దగా చేయడానికి సిద్ధమైందని ఆరోపించారు.వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించడంలేదని,ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వలేదని మండిపడ్డారు.అధికార పార్టీ ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరగలేని పరిస్థితి ఏర్పడిందని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత వచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారం అని పేర్కొన్నారు.కాగా ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ రజోత్సవ సభకు కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.2

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

### పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి



రాయపర్తి ఏప్రిల్ 21(మేజర్ న్యూస్ సూర్య) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి సోషల్ మీడియా కార్యకర్తలు కృషి చేయాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కోరారు సోమవారం తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో రాయపర్తి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలతో ఝాన్సీ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు సోషల్ మీడియా సైనికులు అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే పట్టుదలతో పార్టీ గెలుపు కోసం పనిచేయాలన్నారు కష్టపడ్డా ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మీ వెంట మేముంటామన్నారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ వివరించాలన్నారు ఏమైనా సమస్యలు ఉంటే త దృష్టికి తీసుకురావాలన్నారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు ఈ సమావేశంలో రాయపర్తి మండలం సోషల్ మీడియా అధ్యక్షుడు బండి రాజేంద్రప్రసాద్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ భూమిలోనాటిన అక్రమ హద్దురాళ్ల తొలగింపు



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్21,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి కేంద్రంలోని సర్వే నెంబర్ 674 లో గల వక్ఫ్ బోర్డు భూమిలో గతంలో అధికారులు పంచనామ చేసి హద్దులను నిర్ణయిం చడం జరిగిం ది. కానీ కొంత మంది గుర్తు తెలియను వ్యక్తులు సర్వే నెంబర్ 674 భూమిలో అక్రమంగా హద్దురాళ్లను పాతడం జరిగింది. సోమవారం స్థానిక తహసిల్దార్ ఆదేశాల మేరకు అక్రమంగా పాతిన హద్దురాళ్లను తొలగించడం జరిగిందని ముస్లిం పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్జా రహీం బేగ్, షేక్ అంజద్ పాషా, మీర్జా కుదరత్ భేగ్,సాదిక్ పాషా,సీపీఐ నాయకుడు తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండపర్తి గ్రామాన్ని సందర్శించిన గవర్నర్ సెక్రెటరీల బృందం



తాడ్వాయి ఏప్రిల్ 21మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొండపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన మసాలా తయారీ కేంద్రం ను సోమవారం గవర్నర్ సెక్రెటరీల బృందం భవాని శంకర్ ,సంయుక్త కార్యదర్శి పవన్ సింగ్, పర్సనల్ సెక్రెటరీ (ఇండియన్ ట్రైబల్ కేర్ టెస్ట్ జనరల్ సెక్రెటరీ గోవింద దాసు,రాధా కన్నయ్య దాస్ బృందం సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ గ్రామంలో ఏర్పాటు చేసిన మసాలా యూనిట్ అండ్ టైలరింగ్ సెంటర్ ను సందర్శించి సంఘం సభ్యులను వీటివల్ల ఏమైనా ఉపయోగాలు ఉన్నాయా అని వృత్తి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మధుకర్ మసాలా యూనిట్ డెవలప్ కావడానికి ఏం కావాలని పసుపు కొమ్ములు కొనుగోలు చేయడానికి అధిక వనరులు ఏర్పాటు చేయాలని అన్నారు.వృత్తి సంస్థ తరపున మసాలా యూనిట్ లో సంఘం సభ్యులకు టెక్నికల్ ట్రైనింగ్ ఇచ్చారని సంఘం సభ్యులతో పసుపు,బియ్యము పట్టే విధానాన్ని నేర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఈఈ వీరభద్రం,వృత్తి సంస్థ విలేజ్ కోఆర్డినేటర్ సూది కొండ గణేష్,ములుగు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కోకిల సారయ్య,గ్రామ పెద్దలు కల్తీ రమేష్, సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు .



# వక్ఫ్ చట్టం ఆపే శక్తి కాంగ్రెస్ కు లేదు

### దేశహితం కోసం పుట్టిన పార్టీ బీజేపీ

### వక్ఫ్ చట్టంతో నిజమైన ముస్లిం పేదలకు లాభం

### బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి - గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి




గీసుగొండ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య): వక్ఫ్ చట్టం ఆపే శక్తి కాంగ్రెస్ కు కాదుకదా దాని జేజెమ్మకు కూడా లేదని, ఈ చట్టంతో పేద ముస్లింలకు మేలు జరుగుతుందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు.సోమవారం భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లాకార్యాలయంలో వక్ఫ్ బోర్డు పై వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా వక్ఫ్ బోర్డు జన జాగరణ అభియాన్ కన్వీనర్ మల్లాడి తిరుపతి రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు 2025 దేశ పౌరులకు లాభాలు చేకూరుతాయని,వక్ఫ్ చట్టం ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు.దీనివల్ల నిజమైన ముస్లిం పేదలకు మేలు జరుగుతుందన్నారు.వక్ఫ్ చట్టం ఆపే శక్తి కాంగ్రెస్ కు కాదుకదా దాని జేజెమ్మకు కూడా లేదని అన్నారు.వక్ఫ్ చట్టంకి వ్యతిరేకంగా మాట్లాడుతున్న నాయకులు చిల్లర రాజకీయాల కోసం లక్షల మంది జీవితాలతో ఆడుకోవద్దని తెలిపారు.వక్ఫ్ చీకటి అధ్యాయం ముగుస్తుందని, బాధితులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.బీజేపీ కార్యకర్తలు వక్ఫ్ చట్టం గురించి ఇంటింటికి తీసుకుపోవాలని సూచించారు.ఏప్రిల్ 8 న చట్ట సవరణ జరిగిందని,బీజేపీ కుల మత విదేశాలు రెచ్చగొట్టే పార్టీ కాదని,దేశాహితం కోసం పుట్టిన పార్టీ బీజేపీ అన్నారు.1951,57,62,67 లలో జరిగిన ఎన్నికల్లో లోకసభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయని,దేశంలో ఒకే సారి ఎన్నికలు జరగాలని అప్పుడే మ్యానిఫెస్టోలో పెట్టిన పార్టీ బీజేపీ అని అన్నారు.సెలెక్ట్ కమిటీలో అన్ని పార్టీల వారు మంచి చెడు తర్కించుకొని రిపోర్ట్ ఇచ్చారని,జవాబుదారీతనం ద్వారా పాలనను మెరుగుపరచడం,వక్ఫ్ ఆస్తుల ఆర్థిక పరిశీలన,డిజిటలైజేషన్ను అమలు చేస్తుందన్నారు.దీని వలన ముస్లిం సమాజంలోని పేద,వెనుకబడిన వర్గాలు ప్రయోజనం పొందుతాయని, రాజ వంశమతాధికారులు,రాజకీయ అనుచరుల చేతుల్లో అధికారం కేంద్రీకృతమ య్యే బదులు,ఈ సంస్కరణ ప్రజలకు,ముఖ్యంగా చారిత్రకంగా వెనుకబడిన వారికి అధికారం ఇస్తుందని తెలిపారు.రాష్ట్ర వక్ఫ్ బోర్డులు,కేంద్ర వక్ఫ్ కౌన్సిల్లో ముస్లిమేతర సభ్యులను చేర్చారని,ఇది ముస్లిం కమ్యూనిటీ అధికారాన్ని దెబ్బతీస్తుందని విమర్శకులు ఆరోపించారని,కానీ కేంద్ర ప్రభుత్వం ఇది సమ్మిళితత్వాన్ని పెంపొందిస్తుందని వాదిస్తోంది. వక్ఫ్ బోర్డులో మహిళలను చేర్చడంతో వారి స్త్రీ ప్రాతినిధ్యం,లింగ సమానత్వం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ చట్ట సవరణ అవగాహన సదస్సు కో- కన్వీనర్లు తడక అశోక్, మహమ్మద్ రఫీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా,వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్,నర్సంపేట బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెడ్ కంభంపాటి పుల్లారావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, కొండేటి సత్యం మరియు జిల్లా పదాధికారులు, జిల్లా వివిధ మోర్చా అధ్యక్షులు,బిజెపి మండల అధ్యక్షు లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.






## గర్భిణీ స్త్రీలు పోషక విలువలను ఆహారాన్ని తీసుకోవాలి

జఫర్ గడ్, ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి గర్భిణీ స్త్రీ పోషక ఆ విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని, పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ వహించి పోషక ఆహారాన్ని అందించాలని డి డబ్ల్యూ ఓ ఫ్లోరెన్స్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోషక పక్షం అన్నప్రసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన పోషకాహారాలు, పిల్లలకు అందించిన పోషకాహారాలపై గర్భిణీ స్త్రీలకు తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు రాజకళ, రాజేశ్వరి, శారద, అమృత సోమలక్ష్మి ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఆకు కూరలతో ఆరోగ్య రక్షణ



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్21,మేజర్ న్యూస్ (సూర్య):పోషణ పక్షంలో బాగంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం పామునూరు గ్రామంలోని 1 వ 2 వ అంగన్వాడీ కేంద్రాలలో ఈసీసీఈ డే పురస్క రించుకుని అంగన్వాడీ టీచర్లు కె. సుజాత,ఎన్. విజయ లక్ష్మి ఆధ్వ ర్యంలో సోమవారం గర్భిణీ లకు శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో పోషకాహార లభిస్తుందని పోషకాహారం తీసుకోవడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై గర్భిణీలు,3 సంవత్సరాలలోపు ఉన్న పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. ఆకు కూరలు,చిరుదాన్యాలు,పాలు,రోజుకో గుడ్డు, కూరగాయలు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు. పెరుగుతాయని వివరించారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి




గణపురం రూరల్ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ సూర్య:ఈ నెల 27 న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయలని కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేశ్ భూపాలపల్లి నియొజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీపి రావు సినియర్ నాయకులు ఆశోక్ లు సోమవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటిలు 420 హామీలతో అధికారం చేపట్టి 18 నెలలు గడిచినప్పటికీ గ్యారెంటిలు హామీల ఆమలు విషయంలో పూర్తిగా విఫలం అయిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నివసిస్తూ బిఅర్ఎస్ అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమలు చేపట్టడం జరుగుతుందన్నారు ప్రతి గులాబి కార్యకర్త ఈనెల 27 న వరంగల్ లో జరిగే బిఅర్ఎస్ రజతోత్సవ సభ కు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయలని ఈ సందర్భంగా అన్నారు.

# మహాసభను దిగ్విజయం చేయాలి

## బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్21,మేజర్ న్యూస్(సూర్య):ఈ నెల 27 న జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను దిగ్విజయం చేయాలని మాజీ ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సోమవారం స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామంలో ఈ నెల 27 వ తేదీన వరంగల్ లో జరిగే బీ ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభ సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహా సభ విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త సంసిద్ధం కావాలి, ముఖ్యంగా సముద్రాల గ్రామం నుండి బారి సంఖ్యలో ఈ సభకు తరలి రావాలి,దానికి కావలసిన ఏర్పాట్లు మండల ముఖ్య నాయకులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సిద్ధం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఏర్పడిన బిఆర్ఎస్ పార్టీ అటు ఉద్యమంలో, రాష్ట్ర సాధన తరువాత ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధి లో కాని ఎంతో గొప్పగా ప్రజా శ్రేయస్సు కోసమే పని చేసిన మన ఇంటి పార్టీ 25 వసంతంలో అడుగు పెట్టడం, అందులోనూ మన వరంగల్ లో ఈ సభ జరగడం మనందరికీ ఎంతో సంతోషకరమన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఒక దండు వలె కదలి ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అబ్జర్వర్ మాజి రైతు సమన్వయ సమితి జిల్లా



అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్, స్టేషన్ ఘనపూర్ మాజీ జెడ్పిటిసి మారపాక రవి, చాగల్ మాజీ ఎంపిటిసి కనకం స్వరూప గణేష్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, యూత్ మండలాధ్యక్షుడు గుండె మల్లేష్, గుండె రంజిత్, గుర్రం చిట్టిబాబు , గాదె రాజు, సముద్రాల గ్రామ నాయకులు కట్ల రాజు, సాంబరాజు, అశోక్, జేమ్స్, యాదగిరి, ఎల్లయ్య,రాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 21 మేజర్ న్యూస్: ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సామాన్యులు నిర్భయంగా పోలీ స్టేషన్లకు వచ్చి ఫిర్యాదులు అందజేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్లో కార్యక్రమంలో భాగంగా ఎస్పీ 18 మంది బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, స్వయంగా వారి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని సంబధిత పోలీసు అధికారులను ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశించారు.

## తల్లి పాలు పిల్లలకు ఎంతో శ్రేష్టమైనవి



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్21,మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం అక్కపల్లి గూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో బాగంగా ఈసీసీఈ డే ను పురస్కరించుకుని ఐసీడీఎస్ సీడీపీవో ఫ్లోరెన్స్ అదేశాల మేరకు అంగన్వాడీ టీచర్ లలిత ఆధ్వర్యంలో సోమవారం శిశువులకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చిరుధాన్యాలతో పోషకాహారం లభిస్తుందని వాటిని తీసుకోవడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై గర్భిణీలు,3 సంవత్సరాలలోపు ఉన్న పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు.ఆకు కూరలు,పాలు,రోజుకో గుడ్డు, కూరగాయలు తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు పెరుగుతాయని బాలింతలకు,పిల్లల తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎంలు రేఖ, రాజేశ్వరి,ఆశా కార్య కర్త శోభ,తల్లులు మంజుల, గర్భిణీలు, బాలింతలు,తల్లులు పాల్గొన్నారు.

# న్యాయవాది మృతి పట్ల బార్ సంతాపం



వరంగల్ లీగల్: ఏప్రిల్ 21 :మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ బార్ అసోసియేషన్ సభ్యులు కరిమిండ్ల తిరుమల్ రావు ఆకస్మిక మృతి పట్ల వరంగల్ ,హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ న్యాయవాదులు, న్యాయమూర్తులు వేరువేరుగా ఏర్పాటు చేసిన సంతాప సమావేశాల్లో సోమవారం సంతాపం ప్రకటించారు.తొలుత వరంగల్ ప్రధాన కోర్టులో ప్రధాన న్యాయమూర్తి విబి నిర్మల గీతాంబా అధ్యక్షతన సంతాప సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వరంగల్ బార్ అసోసియేషన్ హాల్లో అధ్యక్షుల ఆధ్వర్యంలో మృతి చెందిన న్యాయవాదికి సంతాప సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ,హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ ,పులి సత్యనారాయణ రెండు జిల్లాల బార్ అసోసియేషన్ పూర్తిస్థాయి కార్యవర్గాలు, పలువురు సీనియర్ ,జూనియర్, మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

### తిరుమల రావు కుటుంబానికి బార్ పరమార్శ

న్యాయవాది కరిమిండ్ల తిరుమల్ రావు ఆకస్మిక మృతి సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ కార్యవర్గం ఆయన ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్, సంయుక్త కార్యదర్శి ముసిపట్ల శ్రీధర్ గౌడ్, మహిళా సంయుక్త కార్యదర్శిరేవూరి శశిరేఖ, లైబ్రరీ కార్యదర్శికిషోర్ కుమార్, కార్యవర్గ సభ్యులు కలకోట్ల నిర్మలా జ్యోతి తదితరులు హాజరయ్యారు.

# రామసముద్రం చెరువు శిఖం భూములను కాపాడాలి

## ప్రజావాణిలో కలెక్టర్, తహసిల్దార్ కు మాల సంఘం ఆధ్వర్యంలో వినతి

గణపురం రూరల్ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలంలోని చెల్పూర్ శివారులో ఉన్న రామ సముద్రం చెరువు శిఖం భూములను కాపాడాలని సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను కలిసి ప్రజావాణిలో



చెల్పూర్ మాల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడంతో పాటు గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి కి మండల ప్రజావాణిలో వినతిని అందజేశారు. చెరువును ఆనుకొని ఉన్న భూమిని ప్రభుత్వం క్రీడాప్రాంగణానికి కెటాయించిందని ఎలాంటి అనుమతి లేకున్నా



కొందరు వ్యక్తులు ప్లాట్లుగా చేసి కబ్జా చేస్తున్నారని (చెల్పూర్ పెద్దాపూర్ మెయిన్ రోడ్) లో సుమారు ఎకరం భూమిలో కొంతమంది రాజకీయ నాయకులు మాజీ, తాజా ప్రజా ప్రతినిధుల అండదండలతో ప్లాట్లుగా చేసి ఎలాంటి అనుమతులు లేకున్నా ఇండ్లు నిర్మించడమే కాకుండా కాకుండా



ప్లాట్లను విక్రయించడం జరుగుతుందన్నారు గతంలో మాధవరావుపల్లి ప్రక్కన ఆనుకొని ఉన్న భూమిలో తాతల కాలం నుండి సాగుచేసుకుంటున్న భూమిలో నిరుపేద కుటుంబాలు సుమారు 140 గుడిసెలు వేసుకోవడం జరిగిందని అట్టి గుడిసెలను రెవన్యూ అధికారులు గ్రామపంచాయితి అక్రమంగా పర్మీషన్స్ లేకుండా వేయడం సరికాదని గుడిసెలను తొలగించడం జరిగిందని ప్రస్తుతం కబ్జాకు గురవుతున్న భూమిని కాపాడి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని వినతిలో విజ్ఞప్తి చేశారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### ప్రభుత్వ పాఠశాలలో అనుభవం అంకితభావం , సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో అగ్రస్థానంలో నిలిచిన వరంగల్ జిల్లా

రాయపర్తి ,ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ సూర్య: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం రాయపర్తి మండలంలోని కొండూరు జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలో మ్యాథమెటిక్స్ ల్యాబ్ ను, ఎంపీపీఎస్ కొండూరు పాఠశాలలో ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రభుత్వ విద్యా రంగం సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పాఠ్యాంశాలను బట్టిపట్టి నూరు శాతం మార్కులు సాధిస్తే తెలివైన వారు కాదన్నారు. అన్ని రంగాలపై అవగాహన కలిగి ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులకు వ్యవసాయ రంగంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో వరంగల్ జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో అను భవం, అంకితభావం, సుశిక్షితులైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నట్లు చెప్పారు. అంతేగాక సర్కార్ బడుల్లో చదువుకుంటున్న విద్యార్థులకు రాష్ట్ర



ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందజేస్తున్నట్లు వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఈఓ జ్ఞానేశ్వర్, ఎం ఈ ఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొనతం పద్మలత, తాసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోతు కిషన్ నాయక్, ఎంపీఓ కూచన ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు






# భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం

### భూ భారతి చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగురూరల్, ఏప్రిల్ 21 ( మేజర్ న్యూస్ సూర్య) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం తీసుకువచ్చిందని, ఈ పథకం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారమవుతాయని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. సోమవారం మల్లంపల్లి మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొని రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని పొరపాట్లని సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని, దీనివల్ల తాహసిల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకు పోయేవని, చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు, ఆర్డీవో పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. రెండింతల అప్పీలు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు. 2014 సంవత్సరంలో సాదా బైన మా కోసం కానీ 2020 సంవత్సరంలో అప్పటి ధరణి పోర్టల్ లో పేరు నమోదు చేసుకొని పట్టాలు పొందడానికి ప్రయత్నించినప్పటికీ సమస్యలు పరిష్కారం కానివి నేటి భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. గతంలో ఉన్న చట్టానికి అనుగుణంగా మరో 14 నూతన అంశాలను ప్రభుత్వం పొందుపరిచిందని, 2010 సంవత్సరంలో ప్రతి వ్యక్తి తన గుర్తింపు కోసం ఆధార్ కార్డు ఎలా పొందారో అదే తరహాలో భూ భారతి చట్టం ద్వారా భూమి హక్కు పట్టాలను పొందగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమములో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## ఇనుగుర్తి కొత్త తాహసిల్దారుగా కుసుమ రవీందర్



ఇనుగుర్తి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ (సూర్య): పరిపాలన బదిలీలో భాగంగా ఇప్పటికే ఉన్న అత్యవసర పరిస్థితుల మరియు ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల అమలు దృష్ట్యా మహబూబాబాద్ జిల్లాలోని 8 మండలాల్లో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ లకు స్థానచలనం కలిగిస్తూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేయగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరిడెంట్ గా విధులు నిర్వహిస్తున్న కుసుమ రవీందర్ ను ఇనుగుర్తి మండల తాహసిల్దారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా కుసుమ రవీందర్ సోమవారం ఇనుగుర్తి మండల తాహసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా ఇప్పటికే పూర్తి అదనపు బాధ్యతలతో ఇనుగుర్తి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న నరసింహారావు స్థానంలో పెద్ద వంగర మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన టి.నరేంద్ర రాజు ఇనుగుర్తి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా మరియు చిన్న గూడూరు తాహసిల్దార్ కార్యాలయంలో అడిషనల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన నలమాసాల నిశాంత్ ఇనుగుర్తి తాహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో నరసింహారావు ఇనుగుర్తి తాహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా వ్యవహరించనున్నారు. ఇక మండల సర్వేయర్ మరియు స్టాటిస్టికల్ ఆఫీసర్ స్థానాలు భర్తీ అయితే కార్యాలయంలో పూర్తిస్థాయి క్యాడర్ స్ట్రెంత్ అందుబాటులో ఉంటుంది.

### ప్లీనరీకి తరలిన ఉద్యమకారులు

**-ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**- మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న**



దంతాలపల్లి,ఏప్రిల్ 21 (సూర్య న్యూస్ ):తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల దంతాలపల్లి మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న అన్నారు.సోమవారం మండల ఉద్యమకారులు ప్లీనరీకి తరలి వెళ్లారు .ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 250 చదరపు గజాల ఇంటి స్థలం, రు.25000 పెన్షన్, కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షుడు మర్త శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల రాములు గౌడ్,చిర్ర లింగయ్య, చిల్ల లక్ష్మణ్,కాగితోజు వెంకటేశ్వర్లు,ఎలగం శ్రీకాంత్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### మూతపడ్డ పాఠశాలను నూతనంగా ప్రారంభించిన ఎంఈఓ.



బయ్యారం,మేజర్, న్యూస్ సూర్యఏప్రిల్ 21.బయ్యారం మండలం కొత్తూరు పెహ్ సి,కొత్త ఇర్సులాపురం గ్రామంలో సుమారు ఏడు సంవత్సరాల నుండి పిల్లలు లేక మూతపడ్డ పాఠశాలను సోమవారం బయ్యారం మండల ఎంఈఓ దేవేంద్ర చారి చేతుల మీదుగా ప్రారంభించారు. నూతనంగా 23 మంది విద్యార్థులతో ఆ పాఠశాల పునః ప్రారంభమైంది. ప్రభుత్వ అధ్యాపకులు బాణోత్ రాజు,బేబీ దంపతులు తమ సోషల్ సర్వీస్ లో భాగంగా మండల ఎంఈఓ ని కో ఆర్డినేషన్ చేసుకొని గ్రామాలలో పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరిస్తు సుమారు రెండు వారాలు డోర్ టు డోర్ ప్రచారం చేసి విద్యార్థుల ఇంటికి వెళ్లి పిల్లలను పాఠశాలలో చేర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రు నాయక్, ఇరుసులాపురం ఎచ్ఎమ్ శోభన్,రాజు, రామకృష్ణ ,గోవర్ధన్, వెంకటేశ్వర్లు,బేబీ,గ్రామ పెద్దలు ఐలన్న,వీరన్న కృష్ణ,నరేష్, లింగన్న,లివిన్ విజయ,అరుణ, మైబుబ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ పరపతి సంఘం నూతన కమిటీ ఎన్నిక



హనుమకొండ, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ సూర్య,విశ్వబ్రాహ్మణ పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదర్శ విశ్వబ్రాహ్మణ సంక్షేమ భవన ట్రస్ట్ లో విశ్వబ్రాహ్మణ పరపతి సంఘం 8వ విస్తృత స్థాయి సమావేశం సిద్దోజు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగింది.అధ్యక్షోపన్యాసం అనంతరం సంవత్సర కాలానికి సంబందించిన కార్యదర్శి,కోశాధికారి నివేదికను సభ్యుల ముందు ప్రవేశ పెట్టగా చిన్న చిన్న సవరణలు, సూచనలతో ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం జరిగిన నూతన కమిటీ ఎన్నికకు ఎన్నికల అధికారులుగా సహకార సంఘ విశ్రాంత ఉద్యోగులు కలకోట నర్సింహాచారి,బింగి లక్ష్మీనారాయణలు వ్యవహరించారు.ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేయగా నియమిత స్థానాల కన్న ఎక్కువ నామినేషన్లు రావడంతో సభ్యుల ఆమోదంతో లక్కీ డిప్ ద్వారా ఎన్నికల ప్రక్రియను నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీకి అధ్యక్షులుగా సిద్దోజు విద్యాసాగర్,ప్రధాన కార్యదర్శిగా శ్రీపాద సుధాకర్ రావు,కోశాధికారిగా డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,ఉపాధ్యక్షులుగా ఆకోజు సురేందర్ రావు,సంయుక్త కార్యదర్శిగా తాడూరి ప్రవీణ్,కార్యవర్గ సభ్యులుగా మట్టెవాడ బ్రహ్మచారి,రాగి కరుణాకర్,సిద్దోజు సూర్యప్రకాష్, శ్రీరామోజు గిరిబాబులను ఎన్నుకున్నారు. సభ్యుల సలహాలు,సూచనలు తీసుకుంటూ సంఘ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని నూతన కమిటీ అభిప్రాయపడింది.నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# డ్రగ్స్ నిర్మూలనకై “పోరుయాత్ర”



జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్సీ

భీమదేవరపల్లి, ఏప్రిల్ 21(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ గ్రామంలో జేఏసీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రను సోమవారం ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం జెండా ఊపి ప్రారంభించారు. మండలంలోని గాంధీనగర్, రత్నగిరి, రంగయ్యపల్లి, వంగర గ్రామాల్లో ఈ యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాం మీడియాతో మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు సమాజం నుంచి దూరం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా ప్రజల నుంచి కూడా సహకారం అందాలన్నారు. డ్రగ్స్ వినియోగం విష ప్రయోగం లాంటిదని, ఇది అత్యంత ప్రమాదకరమని, కుటుంబ వ్యవస్థలను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకై పోరుయాత్ర చేపట్టిన జేఏసీ నాయకులను, మహిళా సంఘాలను ఎమ్మెల్సీ కోదండరాం అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, ఎస్ఐ సాయిబాబు, ఏపీఎం దేవానంద్, జేఏసీ నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, ద్యాగల సారయ్య, పోరు యాత్ర కోఆర్డినేటర్ చెప్యాల ప్రకాష్, మాట్ల వెంకటస్వామి, బేరి యాదగిరి, డా. ఎదులాపురం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బాలికల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



హెూమియోపతి వైద్యురాలు డా. సరిత

భీమదేవరపల్లి, ఏప్రిల్ 21(మేజర్ న్యూస్ సూర్య):బాలికల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హెూమియోపతి వైద్యురాలు డా. సరిత సూచించారు. సోమవారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో యోగ న్యూట్రిషన్ పోషణ్ పక్వాడ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డా . సరిత పోషణ్ పక్వాడ న్యూట్రిషన్ గురించి బాలికలకు వివరించారు. ప్రతిరోజు పౌష్టికాహారం, ఆకుకూరలు, పాలు, పండ్లు, గుడ్లు, రాగి జావా తీసుకోవాలన్నారు. అదే విధంగా బరువు తక్కువగా ఉన్న బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఎస్ ఓ జ్యోతి తెలిపారు. అనంతరం విద్యార్థులు యోగ విన్యాసాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి శారద, యోగ శిక్షకులు రవళి, చంటి, సురేష్, హెూమియో సిబ్బంది శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం దేశానికి ఆదర్శం.

**ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్**

కురవి ఏప్రిల్ 21,మేజర్ న్యూస్ (సూర్య):భూభారతి చట్టం దేశానికి ఆదర్శమని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అన్నారు. సోమవారం సీరోల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలి, మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్న రకపు వడ్లు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500బోనస్ ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఆయన అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని ఆయన అన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్



వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, సిరోల్ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఅంబటి వీరభద్రం గౌడ్, జిల్లా నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్ చింతపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు జెర్రిపోతుల మహేష్ గౌడ్ చింతపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు భుక్య చందులాల్ కాంపల్లి సొసైటీ నెంబర్ సైదులు భూక్యా చిర్రా అశోక్ దీరావత్ వీరన్న కుర్రయాకయ్య మూడు రవీందర్ మండల యువజన నాయకులు తేజావత్ మంగీలాల్ నాయక్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, అధికారులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో భూభారతి చట్టం ఎల్టీఆర్ - 1959, 1970 చట్టాన్ని ఉల్లంఘించకుండా చూడాలి.

### వాసం ఆనంద్ కుమార్ న్యాయవాది



కొత్త గూడ ఏప్రిల్ 21 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా న్యాయవాది వాసం ఆనంద్ కుమార్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూ హక్కుల రికార్డు ఆర్ ఓ ఆర్ 2025 భూభారతి చట్టం పేరుతో చట్టాన్ని తీసుకురావడం జరిగింది. దీని నియమాలను అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి విడుదల చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో ఆర్వోఆర్ 2020 చట్టాన్ని తీసుకువచ్చి అనేక భూ సమస్యలు తీసుకువచ్చిందని ఈ భూ సమస్యలన్నిటికీ పరిష్కారం భూభారతి చట్టం ద్వారా మాత్రమే సాధ్యమని తెలపడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి భూ చట్టాలు అయిన భూ బదలాయింపు చట్టం ఎల్ టి ఆర్ 1959, 1970 చట్టాలను ఉల్లంఘించకుండా భూముల బదలీలు, అమ్మకాలు, కొనుగోలు జరగాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో అమాయక ఆదివాసి గిరిజనులకు భూ చట్టాలు, భూమి రికార్డులు పై అవగాహన లేకపోవడంతో నేటికీ తాతల తండ్రుల పేర్ల మీద రికార్డులు ఉండటంతో రైతు భరోసా, రైతు బీమా, కిషన్ యోజన, భూ నష్టపరిహారం వంటి లబ్ధికి దూరమై కేవలం భూమిని సాగు చేస్తున్నారే తప్ప భూ రికార్డులు తమ పేర్ల మీద లేకపోవడంతో అనేక విధాలుగా అన్యాయానికి గురవుతున్నారు. పైగా ఏజెన్సీ ప్రాంతంలోకి ఇటీవల కాలంలో వలస వచ్చిన గిరిజనేతరులు ధరణి చట్టం వచ్చే క్రమంలో రికార్డుల్లోకి వచ్చి ఆదివాసి భూములను అన్యక్రాంతం చేశారన్నారు. భూభారతి చట్టంలో గ్రామకంఠం ఆబాది భూములకు, ఇంటి స్థలాలకు పట్టాలు ఇస్తామని భూభారతి చట్టంలో పేర్కొన్నరని, ఈ స్థలాలు కూడా ఎల్ టి ఆర్ చట్టాన్ని ఉల్లంఘించకుండా పట్టాలు, భూదారు కార్డులు ఇవ్వాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందన్నారు. ఐదో షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో రెవెన్యూ మరియు ఫారెస్ట్ వివాదాల కారణంగా ఆదివాసుల భూములన్ని హెూల్డ్ లో పడి ఉండటంతో ప్రభుత్వ లబ్ధికి దూరమై ఉన్నారని, ప్రభుత్వం తక్షణమే రెవెన్యూ మరియు ఫారెస్ట్ వివాదాల్లో పరిష్కారం కోసం జాయింట్ సర్వే చేపట్టి లబ్ధిదారులకు ఆయా పట్టాలు ఇవ్వాల్సిన బాధ్యత ఉందని అన్నారు. గత ప్రభుత్వ 2023 సంవత్సరంలో ఫారెస్ట్ సాగు చేసుకుంటున్న పొడు భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు హక్కు పత్రాలు ఇవ్వటం జరిగింది. ఈ హక్కు పత్రాలను భూ భారతి పోర్టల్లో ప్రత్యేక కాలంలో నమోదు చేసి ఈ భూములు అన్నక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందన్నారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంపై అవగాహన కల్పించటానికి వచ్చినటువంటి జిల్లా కలెక్టర్ ఏజెన్సీ ప్రాంత భూ సమస్యలపై నివేదిక సమర్పించటం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఏజెన్సీ ప్రాంత భూ సమస్యలపై ఈ ప్రాంత చట్టాలు ఉల్లంఘించకుండా భూ సమస్యల పరిష్కారం చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూనేం సందీప్ కుమార్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ,పుల్స%శీ% భాస్కర్ మండల కమిటీ సభ్యులు , పూనేం మోహన్, కల్తీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ 25వ రజోత్సవ సభ సందర్భంగా 47 వ డివిజన్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ నాయకులు





కాజీపేట ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య) బిఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తిచేసుకుని 25వ వసంతములో అడుగుపెడుతున్న సందర్భంలో కాజీపేట మండలం లోని 47 డివిజన్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ నాయకులు. అనంతరం ఏప్రిల్ 27వ రోజున హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో జరుగు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కరపత్రం, వాల్ పోస్టల్ వేస్తూ రజాతోత్సవ సభకు రావాలని ప్రచారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 47 డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు బి.ఆర్.ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ విచ్చేసి మాట్లాడుతూ ఏప్రిల్ 27న ఎల్కతుర్తిలో జరుగు భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని 2001 నుండి 2025 వరకు తెలంగాణ రాష్ట్రన్ని సాధించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమలతో పాటు దేశం లో నెం 1 రాష్టం గా తీర్చినా ఘనత కెసిఆర్ అని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ పాలనే కావాలి ఎక్కడికి వెళ్లిన చెప్పుచున్నారని, 47 డివిజన్ ముఖ్యనాయకులు ప్రజలను చైతన్యం చేసి డివిజన్ నుండి భారీగా ప్రజలు సభకు తరలించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో 47 డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజ్, ఎండీ ఆఫ్జాల్, కోంఢ్ర శంకర్, దువ్వ నరేష్, మర్యాల కృష్ణ, సిరిపాక కుమార్, కాళేశ్వరం శ్రీకాంత్, గబ్బేట కరుణ్, దొంగల వేణు, ఎండీ మతిన్, పప్పుల గోవర్ధన్, అన్నంపెల్లి రాజ్ కుమార్, పోతుల సాంబయ్య, రాబర్ట్, దుపెల్లి శివ, చిట్టొజు వరప్రసాద్, సంకు చిన్ను, నాయిని విజయ, మచ్చ లక్షిబాయ్, కమరునిస్సా, ఇంజపెల్లి కళ, మచ్చ దేవేంద్ర, ముల్కపెల్లి కళ తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి భావి పౌరులు



## పాలకుర్తి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య)నేటి విద్యార్థులే రేపటి భావి పౌరులని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సుమారు 30 లక్షల ప్రభుత్వ నిధులతో పాలకుర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం, టాయిలెట్ల నిర్మాణం తదితర పనులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే స్కూల్లో వంట గదిని పరిశీలించి భోజన నాణ్యతను తనిఖీ చేశారు. పాఠశాల సదుపాయాల గురించి అక్కడి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరైన విద్యతో పాటు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించడం మన బాధ్యత అని చెప్పారు. విద్యార్థులకు పోషకాలు అందించడం కోసమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెనూ చార్జీలు పెంచిందని గుర్తు చేశారు. పాలకుర్తి జెడ్పీహెచ్ఎస్ లో చదివిన వాళ్ళు అందరూ కూడా మంచి స్థానాల్లో ఉన్నారని, వారి సహకారం తీసుకొని మరింత అభివృద్ధి చేసుకుందాం అన్నారు. పాలకుర్తి ప్రజల చిరకాల వాంఛ అయిన డిగ్రీ కళాశాలను మంజూరు చేయమని సీఎం రేవంత్ రెడ్డి ని అడిగామని, వారు మంజూరు చేయడానికి సుముఖంగా ఉన్నారని తెలియచేశారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద వాడికి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ స్కూల్స్ పనిచేస్తున్నాయి అన్నారు. మా కుటుంబం కూడా మా స్వగ్రామం చర్ల పాలెంలో ప్రభుత్వ పాఠశాలను డెవలప్ చేశామని గుర్తు చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఏ సమస్యలున్నా... తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, బ్లాక్కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి,సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు,జడ్పీ మాజీ కో ఆప్షన్ ఎండీ మదర్, పాలకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, మాజీ సర్పంచ్ లు వీరమనేని యాకాంతరావు,కమ్మగాని ఆంజనేయులు,మండల నాయకులు ఎడవల్లి సోమ్మల్లయ్య, అంగిడి సోమనర్సయ్య అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిరుపేద యాదవ కుటుంబానికి బియ్యం పంపిణీ..



కేసముద్రం,ఏప్రిల్ 21, మేయర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ లో గుండు కటయ్య కుమారుడు గుండు కుమారస్వామి అకాల మృతిచెందగా సోమవారం టీపీసీసీ ఓబీసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కత్తెర శాల శ్రీనివాస్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేకల వీరన్న యాదవ్, కత్తెర శాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి100 కిలోల బియ్యం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, సోసకండ్ల సుభాష్ రెడ్డి, బోళ్ల కటయ్య, పెండాల్ లక్ష్మణ్, ఉల్లి వెంకటేశ్వర్లు, బోళ్ల అశోక్, గూబ వెంకన్న, జిలకర బాబు, గుండు అశోక్, బొల్ల సంతోష్, కొమురయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాము..
## - ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు



ఆత్మకూరు ,ఏప్రిల్ 21 : మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉంటానని ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు అన్నారు.ఇటీవలే అనారోగ్యంతో మరంచించిన తంగెళ్లపెల్లి చరణ్ కుటుంబాన్ని సోమవారం ఆత్మకూరు మాజీ సర్పంచ్ రాజు పరామర్శించి మృతుని కుటుంబానికి మనోధైర్యం ఇచ్చారు. అనంతరం పర్వతగిరి రాజు మాట్లాడుతు కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకొని బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ఉంటుందని వారి కుటుంబానికి భరోసా కల్పించి 8500/- ఆర్థిక సహాయం అందించారు. మాజీ సర్పంచి వెంట ఆత్మకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, ఆత్మకూరు గ్రామపార్టీ అధ్యక్షుడు బయ్యా రాజు, పరకాల మండలం లక్ష్మీపురం మాజీసర్పంచ్ క్రాంతి, పల్లం రాజేష్, తోట రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు..

## క్రైస్తవుల సమాధుల తోట కొరకు సీఎం సలహా దారులు వేం కు వినతి...



కేసముద్రం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల కేంద్రంలో క్రైస్తవుల సమాధుల తోట కు స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం పరలోక ప్రార్థన సహవాస పాస్టర్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి నేతృత్వంలో క్రైస్తవ సోదరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి స్పందించి సమస్య పరిష్కరిస్తానని తమకు హామీ ఇచ్చినట్లు క్రైస్తవ సోదరులు తెలిపారు.అనంతరం సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని క్రైస్తవ సోదరులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పాస్టర్స్ జాన్ మహబూబ్, లాల్ సింగ్ జోసెఫ్, జాన్ వెస్లీ, థామస్, పుల్లెంల శ్రీధర్, దేవరాజ్, డేవిడ్ రాజు, ప్రవీణ్,బనిశెట్టి వెంకటేష్ లు పాల్గొన్నారు.

# అమెరికాతో ఒప్పందం భారత వ్యవసాయ రంగానికి ఉరితాడు లాంటిది.





## అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి యుగేందర్.
## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు,కంగాలపాపయ్య.

కొత్తగూడ ఏప్రిల్ 21 (మేజర్ న్యూస్ (సూర్య) కిసాన్ సంయుక్త మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమ వారం రోజున కొత్తగూడ మండల కేంద్రం,లో మరియు ముస్లిం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేయడం జరిగింది.భారత్, అమెరికా స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో వ్యవసాయ రంగానికి, పాడి పరిశ్రమ, మత్స్య రంగానికి నష్టం చేసే ఒప్పందాలు చేసుకుంటే ఈ భారత రైతాంగానికి ఉరితాళ్ళుగా మారుతాయి అని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి యుగంధర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కంగాల పాపయ్య లు ప్రభుత్వం అమెరికాతో స్వేచ్ఛ మార్కెట్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అమెరికాఉపాధ్యక్షుడు వాన్స్ భారత్ రాకకు వ్యతిరేకంగా తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. అమెరికాతో భారతదేశ ఒప్పందాలకు దేశ వ్యవసాయ రంగాన్ని సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పి మోడీ దేశద్రోహానికిపాల్పడుతున్నాడని వారు ఆరోపించారు. ఇప్పటికే అనేక సమస్యలతోకొట్టుమిట్టాడుతున్న భారత వ్యవసాయ రంగం ముఖ్యంగా ఆహార ఉత్పత్తులు పాలు చేపలు తదితర వృత్తుల్లో కోట్లాదిమంది జీవిస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటే ఒక కలం పోటుతో వారి బతుకుల్లో నిప్పు లు పోస్తున్న మోడీ కుహనా దేశభక్తిని ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని అన్నారు. గతంలో ఢిల్లీ మహానగరంలో రైతాంగం 13 నెలలు ఆందోళన చేసి మోడీ మెడలు వంచిన చారిత్రాత్మక పోరాటాన్ని మరిచిపోరాదని వారు గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ఇచ్చినహక్కులను కాలరాస్తూ ప్రజల ఆహార భద్రత ప్రమాదంలో పడవేస్తే చూస్తూ దేశ ప్రజలు సహించరని హెచ్చరించారు. అమెరికా ఉపాధ్యక్షుడితో నేడు సంతకం చేయబోతున్న పొందాలని ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు చిన్న వృత్తులు కార్మికులు అన్ని రంగాల ప్రజల ఆగ్రహానికి గురిగాక తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో పసునూరి రాజమల్లు ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి, భూక్య శంకర్, మాస్ లైన్ నాయకులు మీసాల పాపన్న, గట్టి సురేందర్, భూక్య రామ్ సింగ్ మోటార్స్ వర్కర్ యూనియన్ రాష్ట్ర నాయకులు, పి వై ఎల్ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి, పూనం నాగేశ్వరరావు, గట్టి సతీష్, తాళ్లపల్లి ప్రభాకర్, జామ్లా, ఈసం వెంకన్న, కాసర్ల నాగేష్, భానోత్ మోహన్, భూక్య స్వామి, బిచ్చు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించడం సామాజిక బాధ్యత





## యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ.రవి

డోర్నకల్ ఏప్రిల్ 21: మేజర్ న్యూస్ (సూర్య)సోమవారం జడ్పీహెచ్ఎస్ డోర్నకల్ టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకురాలు గ్రేసమ్మ స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగ విరమణ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి.నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో చావా.రవి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తుంది యుటిఎఫ్ మాత్రమే అన్నారు.ప్రభుత్వ ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇస్తున్న రిటైర్మెంట్ బెనిఫిట్లను సత్వరమే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయస్థానాలు కూడా వెంటనే ఇవ్వాలని చెప్పినప్పటికి ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోషనీయమన్నారు. ఇప్పటికైనా గత ప్రభుత్వం లాగ కాకుండా ఈ ప్రభుత్వమైనా ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు.ఇప్పటికీ ఐదు డి.ఏ లు రావాల్సి ఉన్న ప్రభుత్వం ఆర్థికవ్యవస్థ బాగాలేదని సాకులు చెప్పి తప్పించుకోవాలని చూస్తుందని ఇది సరైన పద్ధతి కాదన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మర్చిపోయి ఇప్పుడు ఆర్థిక పరిస్థితి అంటూ దాటవేయడం సరైంది కాదన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయుల పి.ఆర్.సి గడువు రెండు సంవత్సరాలు గడిచిపోతున్నా ఆ ఊసే లేకుండా ప్రభుత్వం దాటవేత ధోరణిని అవలంబిస్తుదన్నారు.సిపిఎస్ రద్దు చేస్తామంటూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని ప్రభుత్వం నెరవేర్చాలని ఆయన కోరారు.వేసవి సెలవుల్లోనే పదోన్నతులు బదిలీలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి,జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ,యాకుబ్ ,బీసీ టి యు రాష్ట్ర అధ్యక్షులు సుంకర.శ్రీనివాస్,టి.ఎస్ యూ.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శులు నామ వెంకటేశ్వర్లు,వివేక్ ఎంఈఓ లక్ష్మ ,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుక్మాంధరరావు, వీరభద్రరావు,సుధాకర్, సినీయర్ ఉపాధ్యాయులు అప్పిరెడ్డి ,రిజ్వాన, మున్ని యూటీఎఫ్ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్,శివప్రసాద్, పి.ఆర్.టి.యు అధ్యక్షులు ప్రభుదాస్,టిపిటిఎఫ్ అధ్యక్షులు సాయిబాబా, ఎస్సీ ఎస్టీ అధ్యక్షులు విద్యాసాగర్ పి.ఆర్.టి.యు రాష్ట్ర నాయకులు వెంపటి.సీతారాములు సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్,సాహెబ్ అలీ,శంకర్, కృపాకాంతా,కమల,అమీనా తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



భీమదేవరపల్లి, ఏప్రిల్ 21(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన గోనెల ధనలక్ష్మి కి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60 వేల విలువగల చెక్కును సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోల్సాని గోపాల్ రావు బాధితురాలికి అందజేశారు. ఇందులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కత్తుల స్వరూప, లోకిని భాగ్య ఉన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ



భీమదేవరపల్లి, ఏప్రిల్ 21(మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంజుల దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మండల మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ముందుగా మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో మంత్రి పొన్నం దంపతులపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు గాదపాక శారద, మాదుగుల సంపత్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని మహిళ మృతి



పాలకుర్తి ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి చెందిన వనపర్తి లచ్చమ్మ 50 సంవత్సరాలు అనే మహిళ అప్పుల బాధతో మనస్తాపనతో తన వ్యవసాయ బావి వద్ద ఉన్న చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడింది.సంఘటన స్థలానికి పాలకుర్తి పోలీసులు చేరుకున్నారు.ఈ మృతి కి సంబందించినపూర్తి వివరాలు తెలియాల్సిందని వారన్నారు.

## భయభ్రాంతులకు గురవుతున్న గ్రామస్తులు

తరిగొప్పుల ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ సూర్య అర్ధరాత్రి తలుపులు కొడుతున్న సంఘటన తరిగొప్పుల మండలంలోని అక్క రాజు పల్లి గ్రామంలో చోటుచేసుకుంది అంకం వెంకటేష్ అనే వ్యక్తి ఇంట్లో నిద్ర వస్తుండగా కొందరు వ్యక్తులు వచ్చి ఇంటి తరపున కొట్టి వారి కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వెంకటేష్ తో పాటు గ్రామస్తులు సోమవారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు వెంకటేష్ మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అర్ధరాత్రి సమయంలో ఎవరో కొందరు వ్యక్తులు తలుపులు కొడుతూ ఉండడంతో గ్రామస్తులంతా భయంతో అదలిపోతున్నారని ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి అట్టివారిని పట్టుకొని శిక్షించాలని తెలిపారు కార్యక్రమంలో గోరంతర వెంకన్న జైపాల్ రెడ్డి కిష్టయ్య శ్రీనివాస్ రవీంద్ర చారి రమేష్ రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫ్రీజర్ బాక్స్ గ్రామపంచాయతీ అందజేత





### -సేను రాజేష్ సేవలు అభినందనీయం
### ఎస్సై పిల్లల రాజు

దంతాలపల్లి,ఏప్రిల్ 21 (సూర్య న్యూస్ ):దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యా వేత్త సేను రాజేష్ మరియు నెల్లూరి యాకన్న ఆధ్వర్యంలో శ్రీ .శే .సేను మహేశ్వరి, నెల్లూరి నారాయణ జ్ఞాపకార్థంగా "ఫ్రీజర్ బాక్స్"ను దంతాలపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది కి అందజేశారు, అనంతరం సేను రాజేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది అని చెప్పారు,అదే విధంగా త్వరలో సేను కీ"శే సేను మహేశ్వరి ట్రస్ట్ ని స్థాపించి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలకు,నెల్లూరి యాకన్న సహకారంతో స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలకు చేపడతామని అని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై పిల్లల రాజు రాజేష్ సేవలు హెనలేనివి అని కొనియాడారు.అనంతరం దాతలకు గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించారు,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నడి కూడ మాజీ సర్పంచ్ కలెక్టరేట్ ఎదుట భిక్షాటన...

### పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ నిరసన వ్యక్తం..



నడికుడ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ సూర్య: గ్రామ ప్రథమ పౌరులుగా గెలుపొంది గ్రామ అభివృద్ధికి తోడ్పడి గ్రామ సమస్యలను పరిష్కరించి పదవి కాలం ఐదేళ్లు ముగిసి ఏడాదిన్నర గడుస్తున్న గ్రామ అభివృద్ధి కోసం చేసిన బిల్లులు రాక అప్పుల కుప్పలో మునిగిపోయిన మాజీ గ్రామ ప్రథమ పౌరుల సమస్యలు పరిష్కరించాలని గ్రామ మాజీ ప్రథమ పౌరుల సమస్యలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టింపు లేదా అంటూ నడి కూడ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ రేట్ ఎదుట భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడికుడ గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం లక్షల్లో అప్పు తెచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని చేసిన పనుల బిల్లులు చెల్లించాలని ఎన్నిసార్లు మూడో పెట్టుకున్నా ప్రభుత్వం స్పందించడం లేదు అంటూ మా మరణమే వారికి శరణ్యమ అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే గ్రామ మాజీ ప్రథమ పౌరుల బిల్లులు వెంటనే విడుదల చేయాలని వారు కోరారు.

## హమాలి కార్మికుల సంక్షేమంకై సామాజిక బాధ్యత వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



### మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం జయప్రదం చేయాలి
### పాలకుర్తి మండల కేంద్రంలో హమాలీలకు స్థలం కేటాయించి అడ్డ ఏర్పాటు చేయాలి
### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న

పాలకుర్తి ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య)హమాలి కార్మికుల సంక్షేమంకై సామాజిక భద్రత ఏర్పాటు చేయాలని, పాలకుర్తి మండల కేంద్రంలో హమాలీలకు స్థలం కేటాయించి అడ్డా ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో హమాలీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగన్న అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ హమాలీ కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎలాంటి సామాజిక భద్రత. సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో హమాలీల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని దీనికోసం హమాలి కార్మికులందరూ ప్రభుత్వంపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు యాజమాన్యాలకు అనుగుణంగా కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు.ఈ లేబర్ కోడ్లు కార్మికులకు తీవ్ర నష్టం చేస్తాయని అన్నారు. ఈ కార్మిక వ్యతిరేక చట్టాల రద్దు కోసం మే 20 తేదీన దేశంలో కేంద్ర కార్మిక సంఘాలు జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని కార్మికులందరూ పాల్గొనాలని కోరారు.మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని గ్రామాలలో సిఐటియు జెండాలను ఆవిష్కరించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంబటి సోమయ్య, ఏనుగ తల వెంకన్న, ఎడవెల్లి కుమార్, ఎండి మైబు, గాదపాక ఎల్లయ్య, పర్శా రాములు, పెద్దపురం, కరీం, శ్రీను, భాస్కర్, టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# యుపీఎస్ అన్నారం ఉపాధ్యాయుల బడిబాట..



కేసముద్రం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలంలోని అన్నారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి అన్నారంలోని వెంకట తండాలో ఇంటింటికి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల బ్యానర్, కరపత్రాలతో తల్లిదండ్రులను కలిసి మా ప్రభుత్వ పాఠశాలకు రండి అని ఆహ్వానించడం జరిగింది. పాఠశాలలో ఉచిత విద్య, ఉచిత భోజనము, ఉచిత దుస్తులు పుస్తకాలని ఇస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నవని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీధర్ తెలియపరుస్తూ పిల్లలకు చదువు రాకపోతే మీరు మమ్మల్ని ప్రశ్నించవచ్చని వారికి చెప్పడం జరిగింది. పాఠశాలను సందర్శించి ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులను ప్రతిభను పరిశీలించి మీ పిల్లల విషయంలో ఒక నిర్ణయానికి రావాల్సిందిగా కోరడం జరిగింది.ఒత్తిడి లేని చదువు, సర్వతో ముఖ అభివృద్ధి, అన్ని విషయాలలో చురుకుదనం ఉండి పిల్లలను మంచిగా తీర్చిదిద్దామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీధర్ తెలియజేయగా తండాలోని విద్యార్థుల తల్లిదండ్రులు సైతం సానుకూలంగా స్పందించి తప్పక మీ పాఠశాలకు పంపుదామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస శర్మ ,సోనీ, భద్రయ్య, సత్యనారాయణ , దీపిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మెగా జాబ్ మేళాకు భారీ స్పందన






**విజయవంతంగా జాబ్ మేళా...**

**విశేషంగా పాల్గొన్న ఉద్యోగార్థులు**

**పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాల నుంచి భారీగా తరలివచ్చిన ఉద్యోగార్థులు**

**నియోజకవర్గం నుంచే గాక, జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు నిరుద్యోగులు**

**జాబ్ మేళాలో ఇంటర్వ్యూలు చేసిన ఎం ఎన్ సి లు సహా 100 కంపెనీలు**

**అనేక మందికి ఉద్యోగాలు కల్పించిన కంపెనీలు**

**ఒక్కో కంపెనీ కౌంటర్ వద్దకు వెళ్ళి, ఉద్యోగాల ఎంపికను స్వయంగా పరిశీలించిన ఎర్రబెల్లి**

**ఉద్యోగార్థులతో ముచ్చటించి, వారి అర్హతలు, అవకాశాలపై చర్చించిన దయాకర్ రావు**


**ఆయా కంపెనీలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

పాలకుర్తి ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య)ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ మరియు బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ల ఆధ్వర్యంలో పాలకుర్తిలోని బృందవన్ గార్డెన్ నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ జాబ్ మేళాలో మల్టీ నేషనల్ కంపెనీలు సహా మొత్తం 100 వివిధ కంపెనీలు పాల్గొనగా, 5000 మందికి ఉద్యోగావకాశాలు కల్పించడానికి అవకాశాలు ఉండగా, ఆయా ఉద్యోగాల కోసం వేలాదిగా ఉద్యోగార్థులు తరలివచ్చారు. కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల, తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాల ఉద్యోగార్థులకు ఈ మేళా నిర్వహించగా, ఆయా మండలాల నుంచేగాక, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వేలాదిగా యువతీ యువకులు తరలి వచ్చి, ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు. వాళ్ళందరికీ ఆయా కంపెనీల ప్రతినిధులు ఓపికగా ఇంటర్వ్యూలు చేశారు. వారి అర్హతలు, ఇంటర్వ్యూలను ఎదుర్కొన్న తీరుతెన్నులు, అవకాశాలను బట్టి అనేక మందికి ఈ మేళా ద్వారా ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ జాబ్ మేల ఎలక్షన్ల స్టంట్ కాదు ప్రతిపక్షంలో ఉన్న జాబ్ మేల కార్యక్రమన్ని చేపట్టామని అన్నారు.గత పది సంవత్సరాలలలో ప్రతి సంవత్సరం ఒక జాబ్ మేల ను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాము.సోషల్ మీడియా వేదిక గా జాబ్ మేల ను కించపరుస్తున్నారు. దమ్ముంటే మీరు అధికార పార్టీలో ఉన్నారు మీరు పెట్టండి అని ఆయన అన్నారు.ఇప్పుడు ఎలక్షన్లు లేవు అయిన మేము జాబ్ మేలను నిర్వహిస్తున్నాము. ఈ జాబ్ మేళా విజయవంతం కావడానికి అహర్నిశలు కృషిచేసిన జనగామ జిల్లా బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ కి నా ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. అనంతరం బబ్బూరి శ్రీకాంత్ మాట్లాడుతూ 100 కంపెనీలను ఒకే తాటిపై తీసుకోవడానికి చాలా కష్టపడ్డామని అన్నారు. పోటీ పరీక్షలు రాసే చాలా మంది ఉద్యోగానికి సెలెక్ట్ కాక ఇబ్బందులకు గురి అవుతున్నారు. కాబట్టి ఈ మెగా జాబ్ నేలను పాలకుర్తిలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాకు ఇలాంటి ఎలక్షన్ స్టంట్ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు పసునూరి నవీన్, తీగల దయాకర్, ఈదురి ఐలయ్య, నర్సింహా నాయక్, మాజీ జడ్పీటీసీలు పస్నూరి శ్రీనివాస్, పల్లా సుందర్ రాం రెడ్డి, మంగళపల్లి శ్రీనివాస్, సుధీర్, మాజీ ఎంపిపిలు నల్లా నాగిరెడ్డి, బస్వ మల్లేష్, మాజీ జీసీసీ చైర్మన్ గాంధీ నాయక్, ఫాక్స్ చైర్మన్ అశోక్ రెడ్డి, కారుపోతుల వేణు, ముస్కు రాంబాబు, ఎన్నమనేని శ్రీనివాస్, సంజయ్, మాచర్ల ఎల్లయ్య, చింత రవి, కర్ణాకర్ రెడ్డి, జోగు గోపి తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మండల ముస్లిం కుల సంఘం, షాదిఖాన నిర్మాణ కమిటీల ఆధ్వర్యంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి సన్మానం...

**వేం చిత్రపటానికి క్షీరాభిషేకం..**

కేసముద్రం ,ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలంలోని ముస్లిం ప్రజల అభ్యున్నతికి, ప్రయోజనాల కోసం ఉద్దేశించిన మండల షాదిఖాన నిర్మాణం కోసం రూ.80 లక్షలు నిధులు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి కేసముద్రం మండల ముస్లిం కుల సంఘం,షాదిఖాన నిర్మాణ కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆయన స్వగ్రామం అర్పనపల్లిలోని నివాసంలో శాలువాలతో ఘనంగా సన్మానించి, చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కేసముద్రం మండల షాదిఖాన నిర్మాణ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అలీ మాట్లాడుతూ ముస్లిం ప్రజల కోసం షాదిఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల ముస్లిం కుల సంఘం అధ్యక్షులు షేక్ ఖాదర్ మాట్లాడుతూ ముస్లిం ప్రజల అభివృద్ధి కోసం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో షాదిఖానా నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ జావిద్, కోశాధికారి షేక్ అక్బర్, కార్యదర్శి మహ్మద్ అల్లావుద్దీన్, కేసముద్రం మండల ముస్లిం కుల సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ నయీం, గౌరవ సలహాదారులు మహ్మద్ హఫీజ్, పెనుగొండ గ్రామ సదర్ షేక్ జావిద్, ఉప్పరపల్లి గ్రామ సదర్ మహమ్మద్ అమీరుద్దీన్, కేసముద్రం విలేజ్ గ్రామ సదర్ షేక్ అమీర్, అర్పనపల్లి గ్రామ సదర్ షేక్ ఖాదర్, రంగాపురం గ్రామ సదర్ మహ్మద్ అంకూస్, కల్వల గ్రామ సదర్ మహ్మద్ పాషా, ఇంటికన్నె గ్రామ సదర్ మహ్మద్ తాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి షేక్ నయీం, ఉపాధ్యక్షులు మహమ్మద్ యాకూబ్ పాషా, సహాయ కార్యదర్శులు షేక్ బాషుమియ,మహమ్మద్ గఫార్, మహమ్మద్ జావిద్, మహమ్మద్ రఫీ, సయ్యద్ ఖాదర్ బాబా పాల్గొన్నారు.



### గాలి దుమారానికి లేచిపోయిన ఇంటి రేకులు





దేవరుప్పుల ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని నల్లకుంట తండా గ్రామపంచాయతీలో ఆదివారం వడగళ్ల వాన, గాలి దుమారానికి బానోతు సక్రు రేకుల ఇంటిపై రేకులు లేచిపోయాయి. నష్టపోయిన ఆ ఇంటిని గ్రామస్తులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు.

## యుపీఎస్ అన్నారం ఉపాధ్యాయుల బడిబాట..



కేసముద్రం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలంలోని అన్నారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి అన్నారంలోని వెంకట తండాలో ఇంటింటికి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల బ్యానర్, కరపత్రాలతో తల్లిదండ్రులను కలిసి మా ప్రభుత్వ పాఠశాలకు రండి అని ఆహ్వానించడం జరిగింది. పాఠశాలలో ఉచిత విద్య, ఉచిత భోజనము, ఉచిత దుస్తులు పుస్తకాలని ఇస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నవని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీధర్ తెలియపరుస్తూ పిల్లలకు చదువు రాకపోతే మీరు మమ్మల్ని ప్రశ్నించవచ్చని వారికి చెప్పడం జరిగింది. పాఠశాలను సందర్శించి ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులను ప్రతిభను పరిశీలించి మీ పిల్లల విషయంలో ఒక నిర్ణయానికి రావాల్సిందిగా కోరడం జరిగింది. ఒత్తిడి లేని చదువు, సర్వతో ముఖ అభివృద్ధి, అన్ని విషయాలలో చురుకుదనం ఉండి పిల్లలను మంచిగా తీర్చిదిద్దామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీధర్ తెలియజేయగా తండాలోని విద్యార్థుల తల్లిదండ్రులు సైతం సానుకూలంగా స్పందించి తప్పక మీ పాఠశాలకు పంపుదామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస శర్మ ,సోనీ, భద్రయ్య, సత్యనారాయణ , దీపిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు..







### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య.. చర్లపల్లి మాజీ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి..

నడి కూడ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ద్వితీయ వార్షికోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పిఆర్టియు హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, శ్రీ సాయి ట్రస్ట్ అధ్యక్షులు వేముల ప్రభావతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మందల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు, జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని అన్నారు. మాజీ చాడ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అన్ని వసతులు కల్పించబడి ప్రైవేట్ పాఠశాలకు దీటుగా రూపొందించబడిందని, తల్లిదండ్రులు అందరూ ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని అన్నారు. వేముల ప్రభావతి మాట్లాడుతూ శ్రీ సాయి ట్రస్ట్ ద్వారా చర్లపల్లి పాఠశాలకు మా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయ అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన అతిథులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను, గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ,పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజు కుమార్, మేకల సత్యపాల్, పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ,నందిపాటి సంధ్య,రమేష్, ఆయాలు సరోజన, రమ, సుశీల, అరుణ, మరియు విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బంక్ బెడ్స్ పంపిణీ








పర్వతగిరి ( ఏప్రిల్ 21 )సూర్య న్యూస్పర్వతగిరి మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో రోటరీ క్లబ్ వరంగల్ వారి సౌజన్యంతో విద్యార్థులకు 100 బంక్ బెడ్స్ పంపిణీ చేసే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు.

తొలుత ఎమ్మెల్యే నాగరాజు ని పాఠశాల విద్యార్థినీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం రోటరీ క్లబ్ గవర్నర్, రోటరీ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు ని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:తెలంగాణ ప్రజా ఏర్పడ నాటి నుంచి విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా వసతి గృహాలలో విద్యార్థులకు సౌకర్యాలను మెరుగు చేస్తున్నప్పటికీ, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి విద్యార్థుల యొక్క యోగక్షేమాలను చూసుకోవడం గొప్ప శుభపరిమానమని అన్నారు. రోటరీ క్లబ్ వారి సహకారం విద్యార్థులు విద్యను అభ్యసించడంతోపాటు ఈ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సన్న బియ్యం భోజనం తో పాటు, వారాంతపు మెనూ తో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తూ, విద్యార్థినిలకు డైట్ చార్జీలు పెంచి వారిని అన్ని విధాలుగా చూసుకుంటూ విద్యార్థులలో ఉన్న స్కిల్స్ పెంపొందించడం కోసం ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రధమంగా సీఎం రేవంత్ రెడ్డి ముందు చూపుతో యంగ్ ఇండియా స్కూల్ స్థాపించి గ్రామీణ పట్టణ విద్యార్థులలో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ ను వెలికి తీసేందుకు ఈ పాఠశాలను స్థాపించి ప్రభుత్వ పోలీస్ డిపార్ట్మెంట్ పిల్లలకు 50 శాతం రిజర్వేషన్ సాధారణ పౌరుల పిల్లలకు 50 శాతం రిజర్వేషన్ తో కూడిన యంగ్ ఇండియా స్కూల్ ను ఈ సంవత్సరం స్థాపించారు అదేవిధంగా ప్రతి ఒక్క నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను ఏర్పాటు చేయడం కోసం మన నియోజకవర్గంలో ఉప్పరపల్లి క్రాస్ రోడ్ నందు 200 కోట్లతో 20 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ప్రతిపాదనలు కోరిందని, పిల్లలు కష్టపడి చదువుకొని భవిష్యత్తులో రాణించాలని చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని విద్యార్థులను ఉద్దేశించి తెలియజేశారు. విద్యార్థినీలు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినీలను సెలవులలో ఇంటికి వెళ్లినప్పుడు జాగ్రత్తగా ఉండి సోషల్ మీడియా మాధ్యమాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు బాలకోటి రెడ్డి, రాజా గోపాల్ రావు, రోటరీ క్లబ్ సభ్యులు, ఎంఈఓ లింగారెడ్డి, ఎమ్మార్వో వెంకటస్వామి, పాఠశాల ప్రిన్సిపల్ నజియా సుల్తానా, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.....